ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
43వ వార్షికోత్సవ
ప్రత్యేక సంచిక
ఎడివిటి ఫీచర్ - తిరుపతి రూరల్
ఆగస్టు 2023

ఊర్లు వద్దన్న వారిని..

తనలోకి ఆహ్వానించింది

భగభగ మంటల్లో కరోనా శవాలు బూడిద
మేధావుల ఆలోచన అందరికీ మార్గమయ్యింది
గోవిందదామంపై 'ప్రజాశక్తి' కథనం

గోవిందధామం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): నేడు ప్రపంచ వ్యాప్తంగా కోవిడ్ మహమ్మారి వలన లక్షల సంఖ్యలో ప్రజలు తమ ప్రాణాలను కోల్పోతున్నారు. మనదేశంలో కోవిడ్ మహమ్మారి సోకి ఇప్పటికీ లక్షల సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోయి, చివరి మజిలీలోనూ కడసారి చూపు లేకుండానే దూరం అవుతున్న పరిస్థితులు. చివరి మజిలీ గౌరవంగా నిర్వహించాలనే ఉద్దేశంతో ముగ్గురు మేధావుల మదిలో మెదిలిన లక్ష్యమే నేడు గోవిందదామంగా రూపుదిద్దుకుంది. కరోనాతో మరణించిన వారి మృతదేహాలను వారివారి గ్రామాల్లో పూడ్చడానికికూడా ఒప్పుకోని సమయంలో గోవిందధామం తనలోకి ఆహ్వానించింది. కోవిడ్ మహమ్మారి ప్రారంభమైన నాటి నుండి నేటి వరకు తన సేవా దృక్పథంతో వందల సంఖ్యలో కరోనా మృతదేహాలను ఖననం చేసింది. తిరుపతి రోటరీ క్లబ్ నాయకత్వంలో ఆవోపా, వీరబాహు సత్యహరిశ్చంద్ర రుద్రభూమి సొసైటీ కలిసి మహాప్రస్థాన సేవాసమితిగా ఏర్పడి 2017 అక్టోబర్‌లో (ఎల్పీజీ ఆధారిత శ్మశానవాటిక)గోవిందదామం సేవలను ప్రారంభించారు. కోల్కతాకు చెందిన వికలాంగ దాత ఎంతో ఉదార స్వభావంతో గోవిందదామం ఏర్పాటుకు లక్షల రూపాయలు విరాళంగా అందించాడు. అతని సహకారంతో అన్ని వసతులు కల్పించడానికి వీలైందన్నారు. గత ఏడాది ఏప్రిల్ మాసం నుండి నేటి వరకు దాదాపు రెండువేల శవాలను గోవిందధామంలో దహనం చేశారు.

అస్తికలను భద్రపరిచే అర

ఆలోచనిలా.......

గోవిందదామం ఏర్పాటు చేయడానికి తన స్నేహితుని దహనక్రియలు జరిగిన అనుభవమే కారణమని అధ్యక్షులు జయరాం ప్రసాద్ తెలిపారు. గౌరవ అధ్యక్షులు టెంకాయల దామోదరం, పురుషోత్తం రెడ్డి, జయరాం ప్రసాద్, ప్రస్తుత కార్యదర్శి ఆదం సుధాకర్ రెడ్డి, ఎంఎన్ శివకుమార్, నాగేశ్వరరావు, హేమచందర్ మరికొందరి సహకారంతో కలిసి మనిషి జీవితంలో చివరి మజిలీని గౌరవంగా నిర్వహించాలని ఎందరో దాతల సాయంతో గోవిందదామం ఏర్పాటై ఇంతమందికి సేవలు అందిస్తోంది. నేడు ప్రతిరోజు 18 నుండి 20 కరోనా మృతదేహాలను మాత్రమే గోవిందదామంలో దహనక్రియలు చేస్తున్నారు. గోవింద ధామంలో ఏర్పాటుచేసిన ఉచిత శవయాత్ర వాహనం కరోనా కారణంగా సేవలు ప్రస్తుతం నిలిపివేశారు.

అనాథ శవాలకు బాసటగా...

గోవింద ధామంలో కరోనాతో మృత్యువాత పడిన వారిని వారి బంధువుల మృతదేహాలను వదిలి వెళ్లడంతో అనాథ శవాలుగా మిగులుతున్నాయి. ఈ నేపథ్యంలో కరోనా సోకిన అనాథ శవాలను గోవిందధామంలో ఉచితంగా దహన క్రియలు చేస్తున్నారు. ఒక తిరుపతిలోనే కాకుండా నెల్లూరు, కడప, చిత్తూరు ప్రాంతాల నుండి అనాథ శవాలు గోవిందదామంకు వస్తున్నాయి. గత ఏడాది జూలై మాసం నుండి దహనక్రియలు జరిగిన వ్యక్తికి గుర్తుగా వారి కుటుంబ సభ్యులకు ఒక మొక్కను ఉచితంగా అందిస్తున్నామని, చనిపోయిన వ్యక్తి జ్ఞాపకంగా ఈ మొక్కలు పెంచాలని వారి కుటుంబ సభ్యులకు సూచిస్తున్నామన్నారు.

తిరుపతిలోని శ్మశానాలన్నీ గోవిందధామంలా అధునాతనంగా తీర్చిదిద్దుతామన్న కమిషనర్ (తాజా ఫొటో)

సిబ్బంది క్షేమం కోసం....

గోవిందదామంలో పనిచేసే సిబ్బంది ఆరోగ్యం క్షేమం కోసం ప్రతి దహన క్రియ నుండి రూ.250, పౌష్టికాహారం కోసం రూ.120 , ప్రతి శనివారం ఇన్సెంటివ్‌గా ఇస్తున్నామని జయరాంప్రసాద్ తెలిపారు. ఇప్పటివరకు సిబ్బందికి కోవిడ్ సోక లేదని, ముందు జాగ్రత్త చర్యలో భాగంగా వ్యాక్సినేషన్ కూడా చేయిస్తున్నామన్నారు.

దహనానికి ఖర్చులిలా....

మొదట్లో ఏర్పాటు చేసినప్పుడు ఒక శవాన్ని దహనం చేయడానికి రూ.3500గా నిర్ణయించారు. ప్రస్తుతం పెరిగిన ఇంధన వనరులు, కోవిడ్ మహమ్మారి విజృంభిస్తున్న నేపథ్యంలో నిర్వహణ ఖర్చులు అధికమవడంతో ఐదు వేల రూపాయలుగా నిర్ణయించారు. గోవిందధామంలో దహన క్రియలు జరిగితే ఇక్కడే పత్రాలను మంజూరు చేస్తారు.

అస్తికల నిర్వహణ......

గోవిందధామంలో దహనక్రియలు జరిగితే చనిపోయిన వ్యక్తి చిరునామా, పేరు ఆధారంగా అస్తికలను భద్రపరుస్తారు. ఒక శవం పూర్తిగా కాలడానికి ఒక సిలిండర్ ఖర్చు అవుతోంది.

'కన్నప్ప' సినిమాతో... ప్రపంచస్థాయికి శ్రీకాళహస్తి ఖ్యాతి

సినీ హీరో మంచు మోహన్ బాబు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

'కన్నప్ప' సినిమా ద్వారా శ్రీకాళహస్తి క్షేత్ర ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పడమే తమ లక్ష్యమని ప్రముఖ సినీ హీరో, విలక్షణ నటులు మంచు మోహన్ బాబు చెప్పారు. మోహన్ బాబు కుమారుడు మంచు విష్ణు నటించే 'కన్నప్ప' సినిమా షూటింగ్ ప్రారంభోత్సవానికి మునుపు తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణంలోని శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ పూజల్లో మోహన్ బాబుతో పాటు తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, మంచు విష్ణు, సినీ కథానాయిక నిపూర్ సన్నన్, శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి, ముక్కంటి ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఈ పూజల్లో పాల్గొన్నారు. పూజల అనంతరం మంచు మోహన్ బాబు ఆలయ ప్రాంగణంలో మీడియాతో మాట్లాడారు. తమ తల్లిదండ్రులకు సంతానం లేక పోవడంతో ఏర్పేడు మండల పరిధిలోని బత్తినయ్యకోనలో వెలసిన బత్తినయ్యను వేడుకోగా ఆ స్వామి వారు ఐదు మంది సంతానాన్ని ప్రసాదించారని చెప్పారు. ఆ దేవుని వరంతో తాను జన్మించడంతో తమ తల్లిదండ్రులు తనకు భక్తవత్సలం అని నామకరణం చేశారన్నారు. బత్తినయ్య, శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆశీస్సులతో తాను ఈ స్థాయికి ఎదిగానన్నారు. అందుకే శ్రీకాళహస్తి క్షేత్ర మహాత్యంను ప్రపంచ దేశాలకు చాటి చెప్పాలనే ఆశయంతో తన కుమారుడు మంచు విష్ణు ద్వారా 'కన్నప్ప' సినిమా తీయాలని నిర్ణయించామన్నారు. ఈ సినిమా దక్షిణ భారత దేశం పాటు ఉత్తర భారత దేశంలో కూడా విడుదల చేయించనున్నట్లు ఆయన చెప్పారు. ఈ సినిమాలో చాలా మంది ప్రముఖ నటులు నటిస్తున్నారన్నారు. 'కన్నప్ప' సినిమా భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నామన్నారు. తన బిడ్డను ఆశీర్వదించడానికి వచ్చిన టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డికి ఆయన కతజ్ఞతలు తెలియచేశారు. అదేవిధంగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి, బీజేపీ నేత కోలా ఆనంద్ సహకారం కూడా మరువలేనిదన్నారు. అంతకు మునుపు మంచు విష్ణు సినీ కథానాయిక నిపూర్ సన్నన్ తో కలసి మీడియాతో మాట్లాడారు. 'కన్నప్ప' సినిమా ధూర్జటి రచించిన శ్రీకాళహస్తీశ్వర క్షేత్ర మహాత్యం కథ ఆధారంగా తీస్తున్నట్లు చెప్పారు. కన్నప్ప కథ క్రీస్తు పూర్వం 2వ శతాబ్దానికి చెందిందన్నారు. కన్నప్ప గురించి కన్నడ నటుడు రాజకుమార్‌తో పాటు కష్ణంరాజు సినిమా తీశారన్నారు. తాము తీసే సినిమా భక్తకన్నప్ప నాలుగవదని మంచు విష్ణు చెప్పారు. తాను నటించే కన్నప్ప సినిమా మొదట విడతగా తెలుగు, తమిళం, మళయాలం, కన్నడ, హిందీ భాషల్లో చిత్రీకరిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ సినిమాలో తనకంటే పెద్ద నటులు కూడా నటిస్తున్నట్లు మంచు విష్ణు తెలిపారు. రెండవ శతాబ్దానికి సంబంధించిన కథ కావడంతో సినిమా చిత్రీకరణకు ఇక్కడ అనుకూల వాతావరణం లేనందున, మొత్తం న్యూజిలాండ్ దేశంలో చిత్రీకరించనున్నట్లు ఆయన చెప్పారు. ఐదు నెలల పాటు అక్కడ సినిమా తీస్తామన్నారు. కన్నప్ప సినిమాలో చాలా మంది నటీనటులు ఉన్నారనీ, ఇపుడు ఆ విషయం చెప్పడం సందర్భం కాదన్నారు. చివరిగా టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి మాట్లాడుతూ కన్నప్ప సినిమా ప్రారంభోత్సవ పూజల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఇక శ్రీకాళహస్తీశ్వరాలయ అభివద్ధికి టీటీడీ తనవంతు సహకారం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కేవీ సాగర్ బాబు, ధర్మకర్తల మండలి సభ్యులు బుల్లెట్ జయశ్యామ్, పసల సుమతి తదితరులు పాల్గొన్నారు.


కన్నప్ప సినిమా షూటింగ్ ప్రారంభం సందర్భంగా శ్రీకాళహస్తి ఆలయంలో...

అక్షర సమరమే దీక్షగా మున్ముందుకు..!

ప్రజాశక్తి నాలుగు దశాబ్దాలు పూర్తి చేసుకుని 43వ వార్షికోత్సవం జరుపుకొంటున్న సమయం. అక్షరాక్షర దీక్షగా / ఆశయాలే రక్షగా / నడచి వచ్చిన దారులు / గడిచిపోయిన రోజులు...ఈ సందర్భంలో కళ్ల ముందు కదలాడతాయి. దానితో సన్నిహిత సంబంధం, భాగస్వామ్యం ఉన్న వారికి పత్రిక చరిత్ర, పెరుగుదల కళ్ల ముందు కదలాడతాయి.

తెలుగులో పత్రికలు ప్రధానంగా సంఘ సంస్కరణలు, స్వాతంత్ర్య పోరాటం, వామపక్ష ఉద్యమాలు అన్న మూడు నేపథ్యాలలో తొలి అడుగులు వేశాయి. 1942లో ప్రజాశక్తి వార పత్రికగా ప్రారంభమైంది. ఆ విధంగా చూస్తే ఇది ఎనభై ఒకటవ వార్షికోత్సవం కూడా. ఫాసిస్టు యుద్ధాన్ని ఖండించడం లోను, ప్రగతిశీల భావాలను వ్యాపింపచేయడంలోనూ నాటి ప్రజాశక్తి కీలక పాత్ర వహించింది. 1945లో దినపత్రికగా మారింది. సుందరయ్య, కంభంపాటి, మద్దుకూరి వంటి వారి కృషి ఇందులో ఉంది. శ్రీశ్రీ, కొకు, ఉప్పల వంటి సుప్రసిద్ధుల రచనలు దానిలో వచ్చేవి. గ్రాంథికం, వ్యవహారం, వాదోపవాదాల మధ్య పత్రికా భాష ఇంకా పూర్తిగా స్థిరపడని ఆ కాలంలో జన సామాన్యానికి అర్థమయ్యే విధంగా రాయడంలో ప్రజాశక్తి భాషకు ఒరవడి, భావాలకు ఒరిపిడి అయింది. ఇది నచ్చని ఛాందసులు 'పెద్ద బాలశిక్ష ఫెయిల్–ప్రజాశక్తి పాస్' అని అపహాస్యం చేశారు కూడా! 1946లో ప్రారంభమైన తెలంగాణ రైతాంగ పోరాటానికి ప్రజాశక్తి వాణిగా పనిచేసింది. ప్రభుత్వం 1948లో ప్రజాశక్తి నగర్‌పై దాడి చేసి, విధ్వంసానికి పాల్పడింది. మళ్లీ ఆరేళ్లకు 1951లో వారపత్రికగా పున:ప్రారంభమైంది. కొన్నాళ్ళ తర్వాత దినపత్రికగా మారినా నాడు విశాలాంధ్ర కోసం జరుగుతున్న పోరాటాన్ని దృష్టిలో ఉంచుకుని పత్రికకు కూడా అదే పేరు పెట్టారు. మద్దుకూరి చంద్రం, మోటూరు హనుమంతరావు తదితరులు దాని సంపాదకులుగా ప్రసిద్ధులు. ప్రజాశక్తి 1968లో వారపత్రికగా 1981 ఆగస్టు ఒకటవ తేదీన దినపత్రికగా అవతరించింది. మోటూరు హనుమంతరావు అధ్యక్షతన పుచ్చలపల్లి సుందరయ్య సమక్షంలో నాటి సిపిఎం కార్యదర్శి ఇఎంఎస్ నంబూద్రిపాద్ దాన్ని ఆవిష్కరించడం ఇంకా కళ్ల ముందు కదలాడుతున్నట్టుంది. చాలా మంది ఈ పత్రిక నడవటం కష్టమని మాతోనే అనేవారు. కాని సందేహాలు పటాపంచలు చేస్తూ అక్షరాయుధంగా పదునెక్కుతూ ప్రజాశక్తి ప్రస్థానం నడిచింది. అంకిత భావం గల నాయకత్వం, పాత్రికేయులు, కార్మికులు సిబ్బంది సేవలు, ఉద్యమాభిమానులు పత్రిక శ్రేయోబిలాషుల అండదండలు దాన్ని నిలబెట్టాయి. ఒకప్పుడు వాటిని మెయిన్ స్ట్రీమ్ పత్రికలనీ, ప్రజాశక్తి వంటి వాటిని వామపక్ష పత్రికలనీ అనేవారు. అయితే ఇప్పుడు ప్రజాశక్తి వంటివి మెయిన్ స్ట్రీమ్ కాగా చాలా పత్రికలు ఆయా పాలక పార్టీల స్ట్రీమ్‌లుగా, స్టీమ్‌లుగా మారాయి. ఈ పరిస్థితుల్లో విశ్వసనీయత, స్వతంత్రత, నిష్పాక్షికతలకు కట్టుబడి ప్రజల పక్షంగా యథార్థాన్ని ఆవిష్కరించే బాధ్యత పూర్తిగా మోస్తున్నది ప్రజాశక్తి వంటి పత్రికలే. అందుకే ప్రజలు వీటిని ఆదరిస్తారు, గౌరవిస్తారు. అయితే రానురాను ఈ సవాళ్లు తీవ్రమవుతాయే గాని తగ్గవు. ఎందుకంటే ప్రత్యామ్నాయ మీడియా అనేది పాలకులకు సింహస్వప్నంగా వుంది. మోడీ అధికారం లోకి రావడానికి ఉపయోగించుకున్న సోషల్ మీడియానే ప్రజాస్వామిక వాదులు ఉపయోగించుకుంటే అపరాధమైపోతున్నది. సుప్రీం కోర్టు ముందు మీడియాకు సంబంధించిన కేసులు ఎన్ని వున్నాయో చెప్పడం కష్టం. ఇలాంటి సమయంలో కాలపరీక్షకు నిలిచిన ప్రజాశక్తిని పటిష్టం చేసుకోవడం, మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడం ఎంతైనా అవసరం. ఆలోచనా పరులు ఎవరైనా పాలకపక్ష మీడియా పోకడలకే కొట్టుకుపోవడంగాక ప్రత్యామ్నాయ, ప్రజాస్వామిక సమాచార స్రవంతిగా ఆశయాలకు ఆలవాలంగా ముందుకు సాగుతున్న ప్రజాశక్తిని తమదిగా భావించాలి. ఎంతో జటిలమైన గత సవాళ్లను అధిగమిస్తూ నాలుగు దశాబ్దాలను దాటి ముందుకు నడిచిన ప్రజాశక్తి చరిత్రకు తోడు ఇప్పుడు ఎందరో కొత్త శక్తుల చేరిక, చైతన్యవంతమైన ఉద్యమాల కదలిక అందుకు విశ్వాసమిస్తుంది.

ప్రజలతో 'ప్రజాశక్తి'

'ప్రతి అక్షరం ప్రజల పక్షం' అంటూ ప్రజాశక్తి దినపత్రిక 43వ వసంతంలోకి ప్రవేశించింది. 1981 ఆగస్టు ఒకటో తేదీన ప్రజాశక్తి దినపత్రికగా వెలువడింది. 1980వ దశకంలో తెలుగునాట సాగిన అఖిలపక్ష రైతు ఉద్యమం, తదనంతరం ఎగసిన కాంగ్రెస్ వ్యతిరేక వెల్లువకు ఆలంబనగా నిలిచింది. 90వ దశకంలో దేశవ్యాప్తంగా వచ్చిన నయా ఉదారవాద విధానాలు, వాటితోపాటే రాష్ట్రంలో ప్రపంచబ్యాంకు సంస్కరణలతో ప్రజలకు కలుగుతున్న నష్టాన్ని, రానున్న ప్రమాదాల గురించి వివరించింది. వినాశకర విధానాలకు వ్యతిరేకంగా పోరాడే కార్మిక, కర్షకులకు, విస్తార ప్రజా సమూహాలకు మద్దతుగా నిలిచింది. 2000వ దశకంలో పాలకులు బషీర్‌బాగ్‌లో, ముదిగొండలో తూటాల వర్షం కురిపించి నిండు ప్రాణాలను బలిగొన్నా, ఆ ఉద్యమాలన్నింటి లోనూ ప్రచారాందోళన సాధనంగా ప్రజాశక్తి తనవంతు పాత్ర పోషించింది.

దేశంలో నయా ఉదారవాద విధానాలకు తోడు మతతత్వ శక్తులూ పెరిగాయి. ఐక్యంగా ఉన్న ప్రజల మధ్య విద్వేష సృష్టికి మతోన్మాదులు అయోధ్య మొదలు వారణాసి, మధుర వరకు అనేక వివాదాలను లేవనెత్తి రావణకాష్టాన్ని రగిలిస్తున్నారు. కార్పొరేట్ మతతత్వ కూటమి పాలనలో ప్రజాస్వామ్యం, స్వావలంబన, లౌకికతత్వం, సామాజిక న్యాయం హరించి వేయబడుతున్నాయి. రాజ్యాంగానికి ముప్పు ఏర్పడింది. నిరంకుశ ధోరణులు ప్రబలుతున్నాయి. అటవీ హక్కులకు పాలకులు తూట్లు పొడుస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలకు, దేశానికి తీవ్ర హాని కలిగించే పరిణామాలన్నింటిపైనా పాఠకులకు ముందస్తు సమాచారాన్ని అందించడంలో ప్రజాశక్తి ముందుంది. దేశ సమైక్యత, సమగ్రత పరిరక్షణకు, ప్రజల ఐక్యతను కాపాడడం కోసం అన్ని సందర్భాల్లోనూ నికరంగా నిలిచింది.

భాషా ప్రయుక్త రాష్ట్రాలను విచ్ఛిన్నం చేయరాదన్న సూత్రబద్ధ వైఖరికి కట్టుబడిన ప్రజాశక్తి, ఆంధ్రప్రదేశ్ విభజనను వ్యతిరేకించి సమైక్యత కోసం నిలబడింది. అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీలు కూడబలుక్కొని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను ముక్కలు చేశాయి. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి ప్యాకేజీ, కడప ఉక్కు, విశాఖ రైల్వేజోన్... ఇలా ఎన్నో హామీలిచ్చినా అవి నీటి మీద రాతలుగా మా రాయి. ఈ రాష్ట్రానికి ద్రోహం చేస్తున్న కేంద్ర పాలకులను దోషులుగా నిలపడంలోనూ, రాష్ట్రంలోని పాలక, ప్రధాన ప్రతిపక్ష పార్టీల అవకాశవాద వైఖరిని ఎండగట్టే విషయంలోనూ ప్రజాశక్తి ముక్కుసూటిగా వ్యవహరిస్తోంది. విద్యుత్ ఛార్జీలను పెంచితే అది 1999లో గానీ, 2022లో గానీ పాలకుల విధానాలను, సంస్కరణల పేరిట సాగుతున్న దోపిడీని ప్రజ లకు వివరించింది. ఇటీవల చెత్త పన్ను, ఆస్తి పన్ను పేరిట వేస్తున్న భారాలను ప్రతిఘటించడానికి జనానికి సమాచారాన్ని ఇవ్వడంలో ముందుంది. తరగతుల విలీనం పేరిట విద్యారంగంలో చేపట్టిన సంస్కరణలు, వాటి పర్యవసానాలను ప్రజల ముందుంచింది. తమ హక్కుల సాధనకు ఉద్యమించే ఉద్యోగ, ఉపాధ్యాయులు, చిరువ్యాపారులు, మహిళలు, విద్యార్థి, యువజనులకు బాసటగా నిలుస్తోంది.

భారత స్వాతంత్ర్యానికి 75 ఏళ్లు నిండిన సందర్భంగా దేశవ్యాప్తంగా ఉత్సవాలు జరుగుతున్నాయి. మహనీయుల త్యాగాలతో, ప్రజల పోరాటాలతో సాధించుకున్న స్వాతంత్ర్యానికి కార్పొరేట్, మత తత్వ శక్తుల మూలంగా ముప్పు ఏర్పడింది. మహత్తర స్వాతంత్ర్య పోరాటంలోనూ ప్రజాశక్తి పాలుపంచుకుంది. 1942లోనే పత్రిక ప్రారంభమైనా పాలకులు నిషేధం విధించడంతో నిలిచిపోయింది. తిరిగి 1968లో వారపత్రికగా వెలువడింది. 1981 ఆగస్టు ఒకటో తేదీ నుంచి దినపత్రికగా దినదినాభివృద్ధి చెందుతూ ప్రస్తుతం ఎనిమిది కేంద్రాల నుంచి వెలువడుతోంది.

భరతమాత ముద్దుబిడ్డ పుచ్చలపల్లి సుందరయ్య చొరవతో పత్రిక స్థాపన, వ్యవస్థాపక సంపాదకునిగా మోటూరు హనుమంతరావు వేసిన పునాది, పత్రికను విస్తరింపజేయడంలో ఎనలేని కృషి సల్పిన కొరటాల సత్యనారాయణ వంటి మహామహులు, వారి సహచరులు చూపిన మహత్తర మార్గంలోనే ప్రజాశక్తి నడుస్తోంది. పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషుల విశేష ఆదరణ వల్లనే కోవిడ్ విపత్తుతో సహా అనేక ఒడిదుడుకులను అధిగమిస్తూ ఈ ప్రస్థానం అప్రతిహతంగా సాగుతోంది. మున్ముందు ఇంతకన్నా మిన్నగా ఆదరించి, ఆశీర్వదించాలని మనవి చేస్తున్నాం.

(బి.తులసీదాస్)

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో అక్షరమే
ఆయుధంగా ప్రగతి పథంలో పయనిస్తున్న
దినపత్రిక ప్రజాశక్తి 43వ వార్షికోత్సవం సందర్భంగా
పాఠకులకు మరియు సిబ్బందికి
ఇవే మా శుభాకాంక్షలు

మెడికల్ ఆఫీసర్ మరియు సిబ్బంది
ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పాకాల.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

కార్మిక, కర్షక, శ్రామిక, బడుగు బలహీన వర్గాల
ఆశాజ్యోతిగా సమస్యల పరిష్కారానికై తన
అక్షరాయుధమనే పాశుపతాస్త్రాన్ని
సంధిస్తూ నిత్య సంచలనాల వార్తా కథనాలతో
ప్రజల పక్షంగా ఉంటూ నేడు 43వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న ప్రజాశక్తి యాజమాన్యానికి,
సిబ్బందికి, విలేకరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు.

కె. రవికుమార్,
ఎ.ఇ., ఆర్.డబ్ల్యు.ఎస్, ఎర్రావారిపాలెం మండలం.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

మా అభిమాన పత్రిక ప్రజాశక్తి. శ్రమజీవుల పత్రిక, కార్మిక, కర్షక, ఉద్యోగుల నిజాన్ని నిర్భయంగా రాస్తూ... ప్రజల పక్షాన నిలిచి నేడు 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా పాఠకులకు, సిబ్బందికి, విలేకరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు

టి. సుధాకర్ రెడ్డి,
యం.పి.టి.సి.
నెరబైలు, ఎర్రావారిపాళెం మండలం.

భగవంతుడు నిండైన భక్తికే దాసుడు : టిటిడి ఛైర్మన్

ప్రజాశక్తి - తిరుపతి సిటి నిండైన మనసుతో పూజించే పేద భక్తులకు భగవంతుడు దాసుడని టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర రెడ్డి అన్నారు తమిళనాడు లోని క్రిష్ణగిరి జిల్లా గొప్పసంద్రం లోని దక్షిణ కాశి శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయం నుండి తిరుమలకు పాదయాత్రగా వస్తున్న వందలాదిమంది భక్త బందానికి శుక్రవారం శ్రీనివాసమంగాపురంలో ఆయన స్వాగతం పలికారు అనంతరం జరిగిన సభలో కరుణాకర రెడ్డి మాట్లాడుతూ భగవంతుని సేవకు పాదయాత్ర పెద్ద సాధనమని అన్నారు. పేదలు దర్శించే క్షణ కాలమే భగవంతుడు పేదలను చూస్తాడన్నారు .జేఈవో శ్రీ వీరబ్రహ్మం, ఆలయ డెప్యూటీ ఈవో వరలక్ష్మి దక్షిణ కాశి ఆలయ కమిటీ ఛైర్మన్ శ్రీనారాయణ స్వామి పాల్గొన్నారు.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

శ్రమజీవుల పత్రిక, కార్మిక, కర్షక, ఉద్యోగుల నిజాన్ని నిర్భయంగా రాస్తూ... ప్రజల పక్షాన నిలిచి నేడు 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా పాఠకులకు, సిబ్బందికి, విలేకరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు

తిరుమలయ్య
తిరుచానూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్,
మాజీ ఎం.పి.టి.సి.
ముల్లపూడి గ్రామ పంచాయతీ

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

"ప్రతి అక్షరం ప్రజల పక్షం" అనే నినాదంతో ముందుకు సాగుతూ...
ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం వార్తా కథనాలను వ్రాస్తూ ...
నిజాలను నిర్భయంగా వ్రాసే పత్రిక ప్రజాశక్తి దినపత్రిక
నేడు 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా ప్రజాశక్తి పాఠకులకు,
సిబ్బందికి, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, ఇవే మా శుభాకాంక్షలు.

చెర్లోపల్లి గ్రామ సచివాలయ సిబ్బంది

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

100 రోజుల ఉపాధి హామీ
మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం
ఆంధ్రప్రదేశ్

కార్మిక, కర్షక, శ్రామిక, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా సమస్యల పరిష్కారానికై తన అక్షరాయుధమనే పాశుపతాస్త్రాన్ని సంధిస్తూ నిత్య సంచలనాల వార్తా కథనాలతో ప్రజల పక్షంగా ఉంటూ నేడు 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న ప్రజాశక్తియాజమాన్యానికి, సిబ్బందికి హృదయపూర్వక శుభాకాంక్షలు.

మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బంది-తిరుపతి రూరల్

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

శ్రమజీవుల పత్రిక, కార్మిక, కర్షక, ఉద్యోగుల అభిమాన పత్రిక
ప్రజాశక్తి. నిజాన్ని నిర్భయంగా రాస్తూ ప్రజల పక్షాన నిలిచి
నేడు 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా
పాఠకులకు, సిబ్బందికి, విలేకరులకు
హృదయపూర్వక శుభాకాంక్షలు

గృహనిర్మాణ శాఖ కార్యాలయ సిబ్బంది
చంద్రగిరి డివిజన్

D'PALLE

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

KSF
Kisan Suvidha Farmers Producer Company Limited

"ప్రతి అక్షరం ప్రజల పక్షం" అనే నినాదంతో ముందుకు సాగుతూ...
ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం వార్తా కథనాలను వ్రాస్తూ ...
నిజాలను నిర్భయంగా వ్రాసే పత్రిక ప్రజాశక్తి దినపత్రిక
నేడు 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా ప్రజాశక్తి పాఠకులకు,
సిబ్బందికి, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, ఇవే మా శుభాకాంక్షలు.

రైతు సంఘం ఏర్పాటు (2000 మందితో)

- వ్యవసాయంలో సేంద్రీయ ఎరువుల వాడకం
- నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులు సాధించడం
- రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడం
- వ్యవసాయ అభివృద్ధికి ప్రణాళికలు ఏర్పాటు రైతులకు శిక్షణ
- గ్రామ కట్టుబాట్లు ప్రణాళికలు
- వ్యవసాయంలో ఉద్యానవన పంటలు ఏర్పాటు
- ద్రాక్ష తోటలు, పైనాపిల్, టమోటా వంటి రైతులకు అధిక ఆదాయాన్ని ఇచ్చే పంటలు సాగు

ఎస్. అబ్దుల్ అలీ
Managing Director
NAVA,
Food Processing PVT.Ltd.,

త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు

ఎర్రావారిపాళెం మండలం

కల్తీ లేని వంటకాలు అందించడమే లక్ష్యం :తారా

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

ఆరోగ్యమే మహాభాగ్యమని, కల్తీ లేని నాణ్యతతో కూడిన రుచికరమైన వంటకాలను తిరుపతి జిల్లా ప్రజలకు, కష్టమర్లకు అందించడమే 'తారా' లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ హెూటల్స్ అసోసియేషన్ ఈసీ మెంబర్, చిల్లీస్ హెూటల్ అండ్ రెస్టారెంట్ అధినేత చిల్లీస్ అంజి, తార సెక్రెటరీ వెంకయ్య, తారా జాయింట్ సెక్రెటరీ నితిన్ చక్రవర్తి అన్నారు. స్థానిక రెగాలియా హెూటల్లో రెండు రోజులు పాటు తిరుపతి హెూటల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫుడ్ సేఫ్టీ ట్రైనింగ్ అండ్ సర్టిఫికేషన్ ప్రోగ్రాం జరిగింది. ఈ కార్యక్రమానికి డైమండ్ ట్రైనర్ కి సలహాదారు సభ్యులు డాక్టర్ పసుపర్తి హాజరై తిరుపతి జిల్లా పరిధిలోని ప్రధానమైన 100 హెూటల్స్ అండ్ రెస్టారెంట్ అధినేతలు, ప్రతినిధులకు ఆహార భద్రత నిర్వహణ పరిశుద్ధత పద్ధతులపై, కల్తీ లేని నాణ్యమైన, రుచికరమైన ఆహార పదార్థాలను వంటకాలను ప్రజలకు కష్టమర్లకు ఏ విధంగా అందించాలో దానిపై రెండు రోజులపాటు శిక్షణ అందజేశారు. అంతకుముందు ప్రభుత్వ ఫుడ్ సేఫ్టీ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ జీవి వెంకటేశ్వరరావు, ఫుడ్ ఇన్స్పెక్టర్లు మద్దిలేటి జగదీష్ నర్మదా, షిర రాష్ట్ర ఉపాధ్యక్షులు బాలకష్ణారెడ్డి వారి అభిప్రాయాలను వెల్లడించారు. నూటికి 99 శాతం కల్తీ లేని నాణ్యమైన ఆహారాన్ని రుచికరమైన వంటకాలను ప్రజలకు అందించేందుకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడిందని, తద్వారా ప్రజలకు మంచి రుచికరమైన కల్తీ లేని ఆహారాన్ని అందించేందుకు, సైనికుల్లా పనిచేస్తామని హెూటల్స్ అండ్ రెస్టారెంట్స్ అధినేతలు ప్రతినిధులు స్పష్టం చేశారు. అలాగే మరెన్నో శిక్షణ తరగతులను హెూటల్ అండ్ రెస్టారెంట్స్ అధినేతలకు ప్రతినిధులకు నిర్వహించి సర్టిఫికెట్లు కూడా అందజేయడం జరుగుతుందని చిల్లీస్ అంజి, నితిన్ చక్రవర్తి లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సింధూర పార్క్, పీఎస్ 4, రోబో, మధుర, రాహుల్, సాల్ట్ పెప్పర్ రెస్టారెంట్, మను బైక్స్, చార్మినార్, గోల్డెన్ బాలాజీ, వెంకటాద్రి, లోకేష్, కెల్విన్ స్కిల్ సహజ ఐస్ క్రీమ్ హెూటల్స్ అండ్ రెస్టారెంట్ తదితర వాటికి చెందిన వందమంది అధినేతలు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

- ప్రతి వీధిలో రోడ్లకు ఇరువైపులా మొక్కల ఏర్పాటు
- తుడా పరిధిలో పంపిణీకి శ్రీకారం
- మట్టి వినాయక ప్రతిమలు నియోజకవర్గంలో పంపిణీ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): దేశ రాజధాని ఢిల్లీ కాలుష్య కోరల్లో చిక్కుకున్న నేపథ్యంలో పర్యావరణ పరిరక్షణ.. పచ్చదనం పెంపొందించడం, భవిష్యత్తు తరాలకు ఆహ్లాదకర వాతావరణం అందించడంలో మనమందరం బాధ్యతగా స్వీకరించాలని చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. తుడా పరిధిలో అవెన్యూ ప్లాంటేషన్ చేసే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గ్రామీణ ప్రాంత వీధులలో, రహదారులకు ఇరువైపులా మొదటి విడతగా 1.25 లక్షల మొక్కలు నాటారు. తొలుత చంద్రగిరి నియోజకవర్గ పరిధిలో భారీ ఎత్తున చేపట్టనున్న ఈ మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. మొక్కలు నాటిన తరువాత ఆయా గ్రామాలలో ప్రజలకు బాధ్యత అప్పగించాలని సూచించారు. అలాగే 3 సంవత్సరాల పాటు ఆ మొక్కలను సంరక్షించే బాధ్యతను ఏపీఓలు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు తీసుకోవాలని సూచించారు. నాటిన ప్రతి మొక్క బతకాలని స్పష్టం చేశారు. ఆయా మండల ఎంపిడిఓలు కూడా నిరంతరంగా పర్యవేక్షించి రోజు వారి పురోగతిని నివేదికలుగా తెప్పించుకోవాలని బాధ్యతలు అప్పగించారు. ఈ మొక్కల పెంపకంలో బాధ్యతగా వ్యవహరించిన సిబ్బందికి రూ.25 వేల రివార్డుతో పాటు మేమెంటోతో సత్కరిస్తామని వివరించారు. కానుగ, వేప, చింత, రావి, నేరేడు, వెలగ, రేగు, బాదం, దేవగన్నేరు, ఆకాశమల్లి వంటి 13 రకాల మొక్కలు నాటనున్నట్లు తెలియజేశారు.

మట్టితొక్కుతున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి

చెవిరెడ్డి సంకల్పం.......

చంద్రగిరి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ప్రజల నివాస ప్రాంతాలు పచ్చని చెట్ల మధ్య ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నామని చెవిరెడ్డి ఇటీవల సచివాలయ బాట కార్యక్రమంలో చెప్పారు. ప్రజలు నివాసం ఉండే ప్రాంతాల దగ్గర్లో వారికి అనువుగా ఉండే ప్రదేశాల్లో బెంచులను ఏర్పాటు చేస్తూ చక్కటి పూల మొక్కలను సైతం నాటడానికి ఆయా పంచాయతీ సర్పంచులు ప్రజాప్రతినిధులను పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం చేశారు. నియోజకవర్గ పరిధిలో ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని చెవిరెడ్డి చెప్పారు. కరోనా కష్టకాలంలో తన నియోజకవర్గంలోని ప్రజలు పూర్తి ఆరోగ్యంతో ఉండాలని చేయగలిగినంతగా చేశానని, ఇకపై కూడా నియోజకవర్గ ప్రజల ఆరోగ్యం, ఆనందం, అభివృద్ధి మరింత బాధ్యతగా తీసుకొని ప్రజలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ముంగిట తీసుకెళ్లడానికి కట్టుబడి ఉన్నానన్నారు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి. తాను ఎమ్మెల్యే అయినప్పటి నుండి నియోజకవర్గ ప్రజలకు ప్రతి వినాయక చవితికి పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అనే నినాదంతో మట్టి వినాయక ప్రతిమలను తయారు చేయించి నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి చేర్చే విధంగా కార్యచరణ చేశామన్నారు. తనను గెలిపించినట్లే తన కుమారుడు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డినీ ఎంఎల్ఎగా ఆశీర్వదించాలని కోరారు. ఎంపిపిగానూ, ఎంఎల్ఎ అభ్యర్థిగానూ, తుడా ఛైర్మన్‌గానూ నియోజకవర్గ ప్రజలకు మరింత చేరువై ప్రజా సమస్యల పరిష్కారానికి మోహిత్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుంటా..!

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం) ప్రజలు మెచ్చిన నాయకుడిగా ఎల్లప్పుడూ ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించే రామచంద్రారెడ్డి ఎప్పటికీ ప్రజల మనిషి గానే ఉంటానని స్పష్టం చేశారు. తన దగ్గరికి వచ్చిన వారికి సాయం చేసి వారి కళ్ళలో ఆనందం చూసి మిక్కిలి సంతోషపడతానని అన్నారు. ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం సందర్భంగా తిరుచానూరు గ్రామపంచాయతీ సర్పంచ్ కీరకట్టు రామచంద్రారెడ్డి ప్రజాశక్తితో మాట్లాడారు. తిరుపతి రూరల్ మండలంలోనే భౌగోళికంగా పెద్ద పంచాయతీగా పేరుగాంచిన తిరుచానూరు గ్రామ పంచాయితీ పరిధిలో ప్రజల అవసరాలకు తగ్గట్టుగా చంద్రగిరి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సహకారంతో ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని చెప్పారు. గ్రామ పంచాయతీకి ప్రథమ పౌరుడిగా ప్రజలకు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయగలిగానన్నారు. పేదవారు ఎవరైనా చనిపోతే వారి దహనసంస్కారాలకు ఆర్థిక సాయాన్ని, శవయాత్రకు అవసరమైన వాహన సదుపాయాన్ని ఉచితంగా ఏర్పాటు చేశానన్నారు. చివరి మజిలీ అయిన తనువు చాలింపులో అంతిమ సంస్కారాలు ఘనంగా నిర్వహించుకునేలా తోడ్పాటునందిస్తున్నానన్నారు.

ఎమ్మెల్యే చెవిరెడ్డిది మరువలేని సహకారం.....

చంద్రగిరి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తిరుపతి రూరల్ మండలం అధ్యక్షులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సహకారంతో గ్రామపంచాయతీ పరిధిలో ప్రజలకు నీటి సౌకర్యం, మరుగు కాలువలు, శుద్ధ జల కేంద్రాలు, రోడ్డు మార్గాలు ఇలా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు.

తిరుచానూరు జాతర సందర్భంగా అమ్మవారికి సారె తీసుకెళ్తున్న సర్పంచ్ దంపతులు (ఫైల్‌ఫోటో)

తిరుచానూరు సర్పంచ్ కీరకట్టు రామచంద్రా రెడ్డి

దేవుడిలా ఆదుకున్నారు....

కరోనా మహమ్మారి విలయతాండవం చేస్తూ ప్రపంచవ్యాప్తంగా ప్రాణాలను కబలిస్తున్న సమయంలో నేనున్నానని భరోసాను కల్పించి, నియోజకవర్గ ప్రజల్లో భయాన్ని పోగొట్టి ఆత్మస్థైర్యాన్ని నింపిన గొప్ప వ్యక్తి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అన్నారు. సొంత నిధులతో ఆనందయ్య మందు, శరీరానికి శక్తినిచ్చే ఆహారం, పళ్ళు, టానిక్కులు, మాత్రలు ఇలా అనేకమిచ్చి ప్రజారోగ్యానికి కట్టుబడి ఉన్నామని భాస్కర్ రెడ్డి నిరూపించారన్నారు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తన సొంత నిధులతో చేస్తున్న ఈ సేవా కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకొని నలుగురికి సాయం చేయాలని ఒక దృక్పథాన్ని గట్టిగా అమలుపరుస్తున్నానన్నారు. అందులో భాగంగా ఏదేని దీర్ఘకాలిక ఆరోగ్య సమస్య కానీ, ఆర్థిక సమస్య కానీ వచ్చి ఉన్న గ్రామపంచాయతీ ప్రజలకు తాను చేదోడు వాదోడుగా సాయం చేస్తానన్నారు.

రామచంద్రారెడ్డి దాతృత్వం....

గ్రామపంచాయతీ సర్పంచ్‌గా తన దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరిస్తూ, వారి సమస్యకు తాను ఒక పరిష్కారం చూపగలనన్న శక్తి సామర్థ్యాలను గ్రామపంచాయతీ ప్రజలు తనకు ఇచ్చారని రామచంద్రారెడ్డి నమ్ముతారు. ఇటీవల ఓ విద్యార్థి తన చదువుకు అవసరమైన ల్యాప్‌ట్యాప్ కొనివ్వాలని తల్లిదండ్రులపై ఒత్తిడి తేవడంతో ఆర్థికంగా చితికిపోయిన ఆ కుటుంబం రామచంద్రారెడ్డి దృష్టికి సమస్యను తీసుకెళ్లింది. స్పందించిన సర్పంచ్ రామచంద్రారెడ్డి వెంటనే ఆ విద్యార్థికి నూతన ల్యాప్‌ట్యాప్‌ను అందించి నేనున్నానని భరోసా కల్పించారు. ఓ విద్యార్థి చిన్న వయసులోనే తన కంటి చూపు మందగించడంతో కంటి ఆవరేషన్ కు ఆర్ధిక సాయం కోసం



సర్పంచ్ కె. రామచంద్రారెడ్డి

రామచంద్రారెడ్డిని కలిశారు. వెంటనే స్పందించిన రామచంద్ర రెడ్డి వారికి 75 వేల రూపాయల నగదును ఇచ్చి కంటి ఆపరేషన్ చేయించుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఇలాంటి ఉదాహరణలు రామచంద్రారెడ్డి జీవితంలో ఎన్నో ఉన్నాయి. గ్రామ ప్రజలకు అండగా ఉంటూ, చుట్టుపక్కల గ్రామపంచాయతీల నాయకులకు ఆదర్శంగా నిలుస్తున్నారు తిరుచానూరు సర్పంచ్ కీరకట్టు రామచంద్రారెడ్డి.

'చెవిరెడ్డి' భాస్కర్‌రెడ్డి అభివృద్ధిని వివరిస్తూ...

తండ్రి అడుగుజాడల్లో....

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యత / పాదయాత్రలో మోహిత్‌రెడ్డి తనదైన ముద్ర

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

చంద్రగిరి ఎంఎల్ఎ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఎంఎల్ఎగా నియోజకవర్గానికి చేసిన అభివృద్ధిని వివరిస్తూ తండ్రి అడుగుజాడల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నారు మోహిత్‌రెడ్డి. నియోజకవర్గంలో పాదయాత్ర సందర్భంగా తనదైన ముద్ర వేసుకుని ఎంపిపిగా, ఎంఎల్ఎ అభ్యర్థిగా, ప్రస్తుతం తుడా ఛైర్మన్‌గానూ నిత్యం ప్రజల్లో ఉంటున్నారు.

ఎమ్మెల్యేగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తన నియోజకవర్గ ప్రజలను కుటుంబ సభ్యులుగా భావించి ఎంచుకున్న సమయానికి ప్రజల చెంతకే సహాయ కార్యక్రమాలను తీసుకెళ్ళి బలమైన ముద్ర వేసుకున్నారు. ముఖ్యంగా కరోనా సమయంలో రాష్ట్రంలో ఏ శాసనసభ్యులు చేయని విధంగా వివిద రూపాల్లో ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఆనందయ్య మందులు, శరీరంలో రోగనిరోదక శక్తి పెంపొందడానికి టానిక్, కూరగాయలు ఇలా అనేక రకాలుగా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడానికి ఎమ్మెల్యేగా తండ్రి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అనుసరించిన విదానాలను మోహిత్ రెడ్డి ప్రత్యక్షంగా చూసి నాయకుడికి ముఖ్యంగా ఉండాల్సిన లక్షణాలను అందిపుచ్చుకున్నారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి రెండో కుమారుడు చెడిరెడ్డి హర్షిత్ రెడ్డి ఆనందయ్య మందులు తయారీలో ప్రత్యక్ష పరిశీలన చేసి నియోజకవర్గ ప్రజలకు అందివ్వడంలో హర్షిత్ రెడ్డి పాత్ర కీలకమనే చెప్పాలి.

2024 సార్వత్రిక ఎన్నికల్లో చంద్రగిరి నియోజికవర్గ శాసనసభ్యుడిగా ఎన్నికై అంసెబ్లీలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కాలు మోపడానికి చెవిరెడ్డి

చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పాదయాత్రలో..

కుటుంబం మొత్తం నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామ గ్రామాల్లో పర్యటనలు చేస్తున్నారు.

ప్రజా సమస్యల పరిష్కార దిశగా..

చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తన పర్యటనల్లో భాగంగా ఆయా ప్రాంతాల్లోని ప్రజలకు ప్రత్యేకంగా పలకరిస్తూ వారికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన పథకాలు అందుతున్నాయా అని వాకబు చేస్తున్నారు. ఏదేనీ కారణం చేత లబ్దిదారులై ఉండి పథకాల లబ్ధిని పొందలేక పోతే వెంటనే సంబంధిత అదికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించడానికి మొట్టమొదటి ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రజలు అభివృద్ధి పనులపై ఫిర్యాదు చేస్తే వెంటనే ఆ పనులకు సంబంధించి నిధులను మంజూరు చేయించి సకాలంలో అభివృద్ధి పనులు జరిగేలా చూస్తున్నారు.

కొడుకు గెలుపు కోసం

చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకునేందుకు తల్లి చెవిరెడ్డి లక్ష్మీ తనవంతుగా పరివారంతో కలసి ' గడప గడపకు ఆత్మీయ పలకరింపు ' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. చంద్రగిరి నియోజికవర్గానికి మంగళం ప్రాంతాన్ని సెంటిమెంట్‌గా భావించి ఏ కార్యక్రమం మొదలు చేయాలన్నా మంగళం నుండే మొదలు చేస్తారు. మంగళం పరిధిలోని తిరుమలనగర్ పంచాయతీలో గడప గడపకు ఆత్మీయ పలకరింపు కార్యక్రమాన్ని ప్రారంభించి, మంగళం, రణధీరపురం, సప్తగిరి కాలనీ, కొత్త మంగళం పంచాయతీల్లో మూడు నుంచి నాలుగు రోజులు ప్రతి గడపకు వెళ్ళి చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆశీర్వదించాలని స్థానిక ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యేగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి చేసిన సేవా కార్యక్రమాలను ప్రజలే స్వయంగా గుర్తు చేసుకొని చెవిరెడ్డి లక్ష్మీకి చెప్పి తప్పకుండా ఎన్నికల్లో చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఓటుతో ఆదరిస్తామని హామీ ఇవ్వడం పట్ల చెవిరెడ్డి లక్ష్మీ సంతోషం వ్యక్తం చేశారు.

మంగళం ప్రాంత అభివృద్ధిపై మోహిత్ ప్రత్యేక ముద్ర.....

నియోజకవర్గంలోనే అత్యధిక ఓటర్లు ఉన్న మంగళం ప్రాంతం అనేక దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోకపోవడం పట్ల చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. తాను చెపట్టిన సచివాలయ బాట కార్యక్రమంలో తన దృష్టికి వచ్చిన సమస్యలకు నిధులు మంజూరు చేయించడం ప్రారంభించారు. ఇలా కోట్ల రూపాయల నిధులు కాలువలు, సిసి రోడ్లు, సప్తగిరి కాలనీ పంచాయతీలో దీర్ఘకాలికంగా ఉన్న ఓరవ కాలువ నిర్మాణం ఇలా ప్రతి పంచాయతీలో గడప గడపకు ప్రభుత్వం, మండల నిధులు, తుడా నిధులు మంజూరు చేయించారు. ముఖ్యంగా సిపిఎం ఆధ్వర్యంలో ఏర్పాటైన బిటీఆర్ కాలనీలో సిసి రోడ్లు, సిసి డ్రెయిన్లు, తాగునీటి సమస్య పరిష్కారం కోసం జల్ జీవన్ మిషన్ ద్వారా ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణంకు అవసరమైన నిధులను మంజూరు చేయించారు. దీంతో దీర్ఘకాలంగా ఉన్న సమస్యలు ఒక్కసారిగా తీరుతుండడంతో స్థానిక ప్రజలు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తిరుపతి రూరల్ మండల అధ్యక్షులు, వైసిపి చంద్రగిరి నియోజికవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, నూతన తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అభివృద్ధి కార్యక్రమాల పట్ల చూపుతున్న శ్రద్దను కొనియాడుతున్నారు.

పశువుల ఆసుపత్రి నిర్మాణం.....

చంగ్రిరి మండలంలోని శానంబట్ల గ్రామ పరిధిలో పశువుల ఆసుపత్రి నిర్మించాలని స్థానిక ప్రజలు కోరుతుండడంతో స్థల సేకరణ విషయంలో ఏర్పడిన జాప్యాన్ని ప్రత్యేకంగా పరిశీలిస్తున్న సమయంలో ఓ గ్రామస్థుడు తాను పశువుల ఆసుపత్రినిర్మాణానికి స్థలాన్ని ఇవ్వడానికి ముందుకు వచ్చారు. దీంతో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి వెంటనే పశువుల ఆసుపత్రి నిర్మాణానికి భూమిపూజ చేశారు. పశువుల ఆసుపత్రి నిర్మాణం పూర్తి అయితే ఆ గ్రామంలోనే కాకుండా చుట్టుపక్కల గల పాడి రైతులకు సౌకర్యవంతంగా ఉండనుంది.

అన్నను ఎమ్మెల్యే చేయాలని......

తన అన్నను ఎమ్మెల్యే చేయ్యాలని చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి కూడా తనవంతు భాద్యతను భుజానికెత్తుకున్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ప్రజలకు చేరువ అవుతున్నారు. చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ఎంతో కార్యచరణతో తన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

2047 నాటికి అభివృద్ధి దేశంగా ఇండియా

'విట్' 38వ స్నాతకోత్సవంలో కేంద్ర మంత్రి జనరల్ వీకే సింగ్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

భారతదేశం 2047 నాటికి అభివద్ది చెందిన దేశంగా రూపాంతరం చెందుతుందని కేంద్ర రోడ్డు రవాణా, విమానయాన శాఖా సహాయ మంత్రి జనరల్ వీకే సింగ్ వెల్లడించారు. వేలూరులోని వేలూరు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ యూనివర్సిటీ 38వ స్నాతకోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన మంత్రి వీకే సింగ్ మాట్లాడుతూ ఈ 9 ఏళ్ళ కాలంలో 162 దేశాలు మన దేశంలోని 62 సెక్టార్లలో ఎఫ్‌డిఐలు చేశాయన్నారు. దీంతో రానున్న రోజుల్లో యువతకు మంచి ఉపాధి అవకాశాలు, నూతన టెక్నాలజీలను తయారు చేసే స్థాయికి భారతదేశం చేరుతుందన్నారు. విద్యార్థులు విజయాలు అందిపుచ్చుకునేందుకు అనుకూలమైన పుస్తకాలను చదవాలని తెలిపారు. విద్యలోనూ కేంద్రం సమూల మార్పులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటోందన్నారు. వైద్య విద్యారంగంలో మెడికల్ కళాశాలలను విస్తతంగా తీసుకుని వస్తోందన్నారు. తల్లిదండ్రులు పిల్లలను బాగా చదివించి మంచి భవిష్యత్తు సమకూర్చడానికి ఎన్నో త్యాగాలు చేస్తున్నారని, విఐటి లాంటి విద్యాసంస్థలు విద్యార్థులకు మంచి భవిష్యత్తును ఇస్తున్నాయని, విఐటి అంటే ఒక ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. విఐటి వ్యవస్థాపకులు, ఛాన్సలర్ జి.విశ్వనాథన్ మాట్లాడుతూ దేశంలో పాఠశాల విద్య బాగుందని, ఉన్నత విద్యతో ముందుకు వెళ్లడానికి సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తోందన్నారు. మన దేశంలో 50 శాతం లోపు మందికే విద్య అవకాశాలు లభిస్తున్నాయని, విద్యా రంగాల్లో కేంద్ర ప్రభుత్వం పలు చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. విద్య కోసం బ్యాంకు రుణాలు తీసుకున్నవారికి కనీసం వడ్డీ అయినా ప్రభుత్వాలు భరించే విధంగా ఉండాలని సూచించారు. వైద్య విద్య అభ్యసించడానికి ఏడాదికి 20లక్షల మంది ఆకాంక్షిస్తున్నా, ప్రభుత్వం 7 లక్షల మందికి మాత్రమే అవకాశం కల్పిస్తోందని, దీంతో వైద్యవిద్యను చదవాలనుకొనే వారు విదేశాల బాట పడుతున్నారన్నారు. ఉన్నత విద్యకోసం పలు దేశాలు ఆ దేశ జీడిపిలో అధిక భాగం ఉన్నత విద్య కోసం ఖర్చు చేస్తున్నారని, మన దేశంలో కూడా ఉన్నత విద్య కోసం కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు పెంచాలన్నారు. మన దేశంలో ఏడాదికి ఒక కాలేజీలో 250 మందికి పరిమితం చేస్తున్నారని, యూకేలో 400 మందిని చైనాలో 600 మందిని అనుమతిస్తున్నారని తెలిపారు. విప్రో గ్లోబల్ హెడ్ సంజీవ్ జైన్ మాట్లాడుతూ విఐటి విద్యార్థులకు మంచి నాలెడ్జ్ అందించి సమాజంలోకి పంపుతోందని, సమాజంలో వారెంటో

నిరూపించుకోవాలన్నారు. 38వ స్నాతకోత్సవంలో 65 మందికి గోల్డ్ మెడల్స్ అందజేశారు. యూజీ, పీజీకి చెందిన 8619 మంది పట్టభద్రులకు పట్టాలను అందజేశారు. మరో 278 మంది రీసెర్చి గ్రాడ్యుయేట్లకు పట్టాలను అందించారు. ఈ కార్యక్రమంలో శంకర్, శేఖర్, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

with best Compliments...

DR.AMBEDKAR GLOBAL LAW INSTITUTE - TIRUPATI

(Affiliated to S.V.University,Tirupati) 19-3-2J/F1/A20,K.K.Cheruvu,Renigunta Road TIRUPATI
Rcog.No.S.V.U.64892-C111(2) 1991-92, Dt.18-07-1991 BCI/D/1283/1991 (LE/Afiln) Dt.8-.7-1991, Ph:-0877-2234488, 2232359, 08885511299

R.THIPPA REDDY
B.sc,BL,LLM.,
Advocate, Director (Hon)
09849161157,08885511288

Dr. ADURI SARADAMMA ,
M.B.B.S;DGO,
President

L.Sarada Reddy
LLM.,
State 1st in JCJ Exam 2016

No age Restrictinfor Admission
As per A.P High Court
Oder in W.P.N.6691 / 2009
DL 6-4-2009

COURSES OFFERED

I. 5 Year Integrated Courses

1. B.A. LLB (Hons)
2. B.A.LLB
3. BBA, LLB
4. B.com, LLB

II.3 Years B.L / LL.B

1. B.L. LLB
2. LL.B (Hons)

III. P.G. COURSES

LL.M / M.L

Branch 1. Criminal Law

Branch 2. Constitutin &Legal Order

www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 23 ఆగస్టు 2023
5
తిరుపతి

పోలీసుల సమక్షంలో కోర్టుకు హాజరైన నిందితుడు

కలెక్టరేట్ వద్ద వామపక్షాలతో కలిసి దళితుల నిరసన

పోలాక్షమ్మను దర్శించుకున్న ఆనందంలో దళిత మహిళలు

దళితుల పోరాట విజయం..!

'పోలాక్షమ్మ'ను దర్శించుకున్న దళితులు
కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి సానుకూల స్పందన
తహశీల్దార్ నేతృత్వంలో వెనువెంటనే ఆలయ ప్రవేశం
తొలినుంచి అండగా వామపక్ష, దళిత సంఘాలు



దళితులకు ఆలయ దర్శనం కల్పించాలని తహశీల్దార్‌ను ఫోన్‌లో ఆదేశిస్తున్న కలెక్టర్

దళితులను పోలాక్షమ్మ ఆలయంలోకి రానీకుండా మూడు నెలలుగా అంతర్గత వివక్ష చూపుతున్నారు.. జాతర సందర్భంగా బహిరంగంగానే ఆలయానికి బీగాలు వేసి దళితులు అమ్మవారిని దర్శించుకోడానికి వీల్లేకుండా చేశారు. నియోజకవర్గ ఎంఎల్ఎ, మంత్రి ఆర్‌కె రోజా 'రెడ్డి' కాబట్టి స్పందించలేదనుకుందాం.. పక్కనే ఉప ముఖ్యమంత్రి దళిత సామాజికవర్గానికి చెందిన నారాయణస్వామి ఉన్నారు.. ఎంపిగానూ దళితులే ఉన్నారు.. అయినా ఏ ఒక్కరూ స్పందించిన పాపాన పోలేదు సరికదా, కనీసం పత్రికాముఖంగానూ సానుభూతిని తెలియజేయలేదు. సామాజికవర్గానికి జరిగిన వివక్షను ప్రశ్నించలేకపోయారు. ఏమైతేనేం అఖిలపక్షం ఆధ్వర్యంలో దళితులు చేసిన ఆందోళన ఫలించింది. కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డికి వినతిపత్రం ఇవ్వగా వెనువెంటనే స్పందించారు. పుత్తూరు తహశీల్దార్ పరమేశ్వర స్వామికి ఫోన్ చేసి దళితులకు ఆలయ ప్రవేశం కల్పించాలని హుకుం జారీ చేశారు. తహశీల్దార్ సమక్షంలో అఖిలపక్షం నేతలతో కలిసి దళితులు పోలాక్షమ్మను దర్శించుకుని ఆనందం వ్యక్తం చేశారు.

ప్రజాశక్తి - తిరుచానూరు, పుత్తూరు టౌన్, యంత్రాంగం

దళితులను ఆలయంలోకి ప్రవేశించనీకుండా వివక్ష పాటించిన ఆలయ ఛైర్మన్ శ్రీనివాసరెడ్డిని అరెస్టు చేయాలని, దళితులకు ఆలయ ప్రవేశం కల్పించాలని డిమాండ్ చేస్తూ సోమవారం కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. ఈ నేపథ్యంలో మంగళవారం తిరుపతి కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను అఖిలపక్షం నేతలు కలిసి విన్నవించారు. దళితులకు ఆలయ ప్రవేశం కల్పించాలని, దళితుల గ్రామాల్లోకి పోలాక్షమ్మ విగ్రహాన్ని ప్రదర్శనగా తీసుకురావాలని కోరారు. స్పందించిన కలెక్టర్ పుత్తూరు తహశీల్దార్‌కు ఫోన్ చేసి తక్షణం దళితులకు ఆలయ ప్రవేశం చేయించాలని, వారి రాజ్యాంగబద్ధ హక్కును కాపాడాలని ఆదేశించారు. శాంతి కమిటీని ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు వందవాసి నాగరాజు, పి.మురళి, నాయకులు ఆర్.వెంకటేష్, రాధాక్రిష్ణ, విశ్వనాథం, మహేష్, నందయ్య పాల్గొన్నారు.

పోలాక్షమ్మ గుడిలో పూజలు

కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి జోక్యంతో ప్రభుత్వ అధికారులు ఎస్ఐ, ఎంఆర్ఒలు, వామపక్ష, దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో దగ్గరుండి దళితులకు మంగళవారం సాయంత్రం ఆలయ ప్రవేశం కల్పించారు. పోలాక్షమ్మకు పొంగళ్లు పెట్టి ధూపదీప నైవేద్యాలతో అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. భవిష్యత్‌లోనూ ఆలయానికి తాళాలు వేయడం జరగదని ఆలయ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డితో మాట్లాడి ఆలయ కమిటీలో దళితులకూ చోటు కల్పించారు. సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు వి.నాగరాజు, పి.మురళి మాట్లాడుతూ గ్రామస్తులు, దళితులు కలిసిమెలసి వివక్ష వీడి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఎస్.జయచంద్ర, అంబేద్కర్ ఆర్మీ డాక్టర్ గోపి, జైభీమ్ ఆర్మీ పులిశ్రీకాంత్, బిట్టు, ఎస్సీ, ఎస్టీ టిటిడి ఎంప్లాయీస్ అసోసియేషన్ నాయకులు ప్రసాద్‌రావు పాల్గొన్నారు.

కంప్యూటర్ యుగంలో కులవివక్ష సిగ్గుచేటు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

శాస్త్ర సాంకేతికత కొత్త పరవళ్లు తొక్కుతున్న ఈ కంప్యూటర్ యుగంలో సైతం సమాజంలో ఇంకా కుల వివక్ష, అంటరానితనం ఛాయలు పొడసూపుతున్నాయంటే నిజంగా సిగ్గు చేటని కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి నాయకులు గంధం మణి ఆవేదన వ్యక్తం చేశారు. పుత్తూరు మండలం గొల్లపల్లి ఘటనను నిరసిస్తూ మంగళవారం స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద కెవిపిఎస్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. పెనగడం గురవయ్య, కుమార్, అన్వర్ బాషా, వెలివేంద్రం, యేసురత్నం పాల్గొన్నారు.

తల్లీబిడ్డల హత్య కేసులో...

ఉన్మాదికి ఉరిశిక్ష

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్

జిల్లా కేంద్రమైన చిత్తూరులో ఓ ఉన్మాది మౌలాలి (47)కి ఉరిశిక్ష పడింది.. తల్లీబిడ్డతో అక్రమ సంబంధం పెట్టుకుని విషయం వెలుగులోకి రావడంతో ఇద్దరినీ హత్య చేసినట్లుగా రుజువయ్యింది. వివరాలిలా ఉన్నాయి. తంబళ్లపల్లి మండలం గంగిరెడ్డిపల్లికి చెందిన సయ్యద్ మౌలాలి చేపలు పట్టుకుని జీవనం సాగించేవాడు. అదే గ్రామానికి చెందిన సరళమ్మతో అక్రమ సంబంధం పెట్టుకున్నాడు. సరళమ్మకు ముగ్గురు సంతానం. తాగుడుకు బానిసైన సయ్యద్ మౌలాలి సరళమ్మతో పాటు ఆమె పెద్ద కుమార్తె గంగులమ్మతోనూ తన కోర్కెలు తీర్చుకునేవాడు. విషయం తెలుసుకున్న తల్లి సరళమ్మ నిలదీయడంతో 2020లో గుట్టుచప్పుడు కాకుండా ఆమెను ఇంట్లోనే హత్యచేసి ఎవరికీ తెలియకుండా గ్రామ సమీపంలోని పెద్ద ఏరులో పడేశాడు. పిల్లలు ప్రశ్నించడంతో మీ అమ్మకు కరోనా సోకిందని, ఆస్పత్రిలో ఉందని నమ్మబలికి పిల్లలతో సహా బెంగుళూరుకు మకాం మార్చేశాడు. తన తల్లిని ఏం చేశావంటూ ప్రశ్నించిన గంగులమ్మనూ హత్య చేశాడు. ఈ సంఘటనలు 2020, ఆగస్టులో చోటు చేసుకున్నాయి. సరళమ్మ, గంగులమ్మ కనిపించకుండా పోవడంతో 2021లో సరళమ్మ సమీప బంధువు ధనమ్మ తంబళ్లపల్లి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. విచారణ చేపట్టిన పోలీసులు సయ్యద్ మౌలాలిని అదుపులోకి తీసుకుని కోర్టుకు హాజరు పరిచారు. ఫోక్సో చట్టం కింద కేసునమోదు చేసి నిందితుని చిత్తూరు సబ్‌జైల్‌లో ఉంచారు. విచారణ తుది దశకు వచ్చి నేరం రుజువు కావడంతో మంగళవారం చిత్తూరు ఏడిజే కోర్టు న్యాయమూర్తి ఉరిశిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

కుమార్ కుటుంబానికి న్యాయం చేయాలి : కెవిపిఎస్

సత్యవేడు : రాసపాలెం గ్రామంలోని మన్నార్ కుమార్ (35) దళిత యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. అదే గ్రామానికి చెందిన పెత్తందారులు బాలాజీ, శేఖర్, కుమార్; బుజ్జి, సదాశివం కలిసి ఫిబ్రవరి 27న చితకబాది ప్రమాదవశాత్తు పడిపోయినట్లుగా చిత్రీకరించి ప్రాణాపాయ స్థితిలో వదిలేసి వెళ్లారు. గ్రామస్తులు చూసి ఆస్పత్రికి తీసుకెళ్లగా మార్చి 4న ఆస్పత్రిలోనే మృతిచెందాడు. దహనక్రియలు జరిగిన అనంతరం నిందితుడు సదాశివం 'నీ భర్తది ప్రమాదం కాదని, బాలాజీ కత్తితో మెడపై కొట్టడం వల్ల కదలలేని స్థితిలో పడిపోయాడు' అని కుమార్ భార్య గౌరమ్మకు చెప్పాడు. శ్రీసిటీ పోలీసు స్టేషన్‌లో తన భర్తను ఆరుగురు హత్య చేశారని చెప్పినా పట్టించుకోకపోవడంతో మంగళవారం కెవిపిఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. జిల్లా కార్యదర్శి డి.అరుణాచలం మాట్లాడుతూ ఆరు నెలలుగా దళిత కుటుంబానికి న్యాయం చేయడంలో శ్రీసిటీ పోలీసులు నిర్లక్ష్యంగా ఉన్నారన్నారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఎ.చిన్నిరాజ్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దాసరి జనార్దన్ ధర్నాకు మద్దతు పలికారు. కుమార్ కుటుంబానికి న్యాయం చేయాలని, నిందితులను శిక్షించి ఎస్సీ ఎస్టీ యాక్ట్ కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ సెల్ అధ్యక్షులు మునిక్రిష్ణయ్య, నాయకులు ఎం.రమేష్, మురగేష్, మురళి, నాగార్జున, మునస్వామి, శేఖర్ పాల్గొన్నారు. శ్రీసిటీ డిఎస్‌పి మాట్లాడుతూ కేసు మూసివేయలేదని, విచారణ జరిపి నిందితులను త్వరలోనే అరెస్టు చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.

తల్లిదండ్రులు దైవ స్వరూపులు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

జన్మనిచ్చిన తల్లిదండ్రులను పిల్లలు దైవ స్వరూపులుగా చూసుకోవాలని శ్రీకాళహస్తీశ్వరాలయ పాలకమండలి చైర్మన్ అంజూరు శ్రీనివాసులు హితవు పలికారు. నిరాదరణకు గురవుతున్న తల్లిదండ్రులపై పట్టణానికి చెందిన స్వర్ణముఖి మ్యూజిక్స్ వారు చిత్రీకరించిన రెండో పాటను మంగళవారం అంజూరు శ్రీనివాసులు ఆవిష్కరించారు. ఈ పాటను ఉంగరాల మునెయ్య చిత్రీకరించగా గంగపుత్ర గాంధీ ముఖ్య పాత్రధారుడిగా, రచన, దర్శకత్వం వహించారు. ఈ కార్యక్రమంలో నిర్మాత గరికపాటి రమేష్ బాబు తోపాటు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

ద్రౌపదీ దేవి సమేత ధర్మరాజుల స్వామికి పట్టు వస్త్రాలు

పుత్తూరు టౌన్ : పట్టణంలోని శ్రీ ద్రౌపది దేవి సమేత శ్రీ ధర్మరాజుల స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా మంగళవారం ద్రౌపది దేవి సమేత ధర్మరాజులు తిరువీధులలో ఊరేగించారు. ఆలయ చైర్మన్ లారీ మోహన్ ఆధ్వర్యంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి మంత్రి ఆర్కే రోజా సెల్వమణి దంపతులు పట్టువస్త్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఏ హరి, వైస్ చైర్మన్ డి జయ ప్రకాష్, డి శంకర్, కౌన్సిలర్లు ఏకాంబరం, పీకే వనిత కార్తికేయం పాల్గొన్నారు.

మేథో సంపత్తి హక్కులపై జాతీయ సదస్సు

క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం బయో సైన్సెస్, సెరికల్చర్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ఆజాది క అమృత్ మహోత్సవ్ లో భాగంగా "మేథో సంపత్తి హక్కులు - అభివృద్ధి " అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సదస్సు లో యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ డి.భారతి మేథో సంపత్తి హక్కుల ప్రాముఖ్యాన్ని, వాటి అభివృద్ధిలో విద్యార్థుల పాత్రను తెలియజేశారు. ప్రొ. పి. సుజాతమ్మ డీన్ స్కూల్ ఆఫ్ సైన్సెస్ మన దేశం లో అమలు లో ఉన్న మేథో సంపత్తి హక్కుల గురించి వివరించారు. కన్వీనర్ ప్రొ. జి. సావిత్రి మాట్లాడుతూ మేథో సంపత్తి హక్కులు, పరిశోధన ఆవిష్కరణలో వాటి పాత్ర గురించి తెలిపారు. ఈ సదస్సులో జికెవికె, బెంగళూరు అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసర్చ్ యూనివర్సిటీ అఫ్ అగ్రికల్చరల్ సైన్సెస్, నిరంజన్ మూర్తి "పరిశోధన, ఆవిష్కరణలలో మేథో సంపతి హక్కుల పాత్ర" గురించి వివరించారు. ఈ సదస్సులో విభాగాధిపతి ప్రొ. డి. ఎమ్. మమత, ప్రొ. ఎన్. విజయకుమారి, డా. ఎ. సువర్ణలత పాల్గొన్నారు.

3 ఆర్ట్స్ డిస్ట్రిక్ట్ సముదాయాలు ప్రారంభం

తిరుపతి టౌన్ : తిరుపతి నగరంలో స్మార్ట్ సిటీ నిధులతో నిర్మిస్తున్న ఆర్ట్స్ డిస్ట్రిక్ట్ పనులు అన్నీ పూర్తి చేసి సెప్టెంబర్ 3వ తేదీ ప్రారంభించాల్సిందేనని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్, తిరుపతి స్మార్ట్ సిటీ ఎం.డి హరిత అన్నారు. తుడా కార్యాలయం వెనుక నిర్మాణంలో వున్న ఆర్ట్స్ డిస్ట్రిక్ట్ పనులను మంగళవారం ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ హరిత ఐఏఎస్ మాట్లాడుతూ నగర ప్రజలకు ఆహ్లాదాన్ని అందించడంలో భాగంగా స్మార్ట్ సిటీ నిధులతో చేపట్టిన అభివద్ధి పనుల్లో భాగంగా సుమారు 40 కోట్ల రూపాయలతో 600 మంది సీటింగ్ కెపాసిటితో కార్యక్రమాలు వీక్షించేందుకు వీలుగా ఆడిటోరియం, కమాండ్ కంట్రోల్ సెంటర్, ఆర్ట్ స్టూడియో, డిజైన్ స్టూడియోలను నిర్మిస్తున్నామని తెలిపారు. కమిషనర్ వెంట మునిసిపల్ ఇంజినీర్ చంద్రశేఖర్, డి.ఈ. దేవిక, ఏఈకాం సంస్థ ప్రతినిధి బాలాజీ తదితరులు ఉన్నారు.

స్వరూపానందేంద్ర స్వామిని కలిసిన టీటీడీ చైర్మన్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

విశాఖ శారద పీఠాధిపతులు స్వరూప నందేంద్ర స్వామిని టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి మంగళవారం కలిశారు. శ్రీవారి ప్రసాదాన్ని పీఠాధిపతులకు అందజేశారు. టీటీడీకి పలు సూచనలు చేసిన స్వరూపానందేంద్ర మాట్లాడుతూ భక్తులు, వన్యప్రాణులకు రక్షిత జోన్ గా నడకదారిని అభివద్ధి చేయాలని సూచించారు. వసతి గదుల కొరతను త్వరితగతిన అధిగమించాలన్నారు. క్యూలైనులో వేచి ఉన్న భక్తులు అందరికీ అన్నప్రసాదాలు అందేలా చూడాలన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన 700 వేద పారాయణదారుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు.శ్రీవారికి సమర్పించే కైంకర్యాలపై ఎప్పటికపుడు సమీక్షించాలని స్వామివారు కోరారు గిరిజన, దళిత ప్రాంతాల్లో భజన బందాలకు సామగ్రి అందించాలని తెలిపారు.. భజన, కోలాటం బందాలకు ఉచిత శిక్షణ ఇవ్వాలన్నారు.

దళితుల భూములకు పట్టాలివ్వండి : సిపిఎం

తిరుపతి టౌన్ : తిరుపతి జిల్లా బియన్ కండ్రిగ మండలం కుకుంబాకం గ్రామానికి చెందిన దళితులకు చెందిన భూమి సర్వే నంబర్ 81 లో 84 ఎకరాలుగా ఉంది. ఈ భూమిని నమ్ముకొని 50 కుటుంబాల దళితులు జీవిస్తున్నారని, చెట్టు పుట్టలు కొట్టుకొని సాగు చేసుకుంటున్నారని, వారికి పట్టాలివ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వి.నాగరాజు డిమాండ్ చేశారు. ఈ భూమిని కబ్జా చేయాలని కొందరు కోర్టుకెళ్లి ఆర్డర్లు తీసుకువచ్చి దళితులను భయభ్రాంతులను గురి చేస్తున్నారన్నారు. మంగళవారం కలెక్టరేట్ ఎదుట దళితులతో కలిసి నిరసన తెలిపారు. అనంతరం జేసీని కలిసి వినతిపత్రం అందించారు. జేసీ స్పందిస్తూ హైకోర్టు నుంచి స్టేటస్కో ఆర్డర్ తెచ్చుకోవడం వల్ల భూమిని పేదలకు పట్టాలు ఇవ్వడం కష్టమని, అయితే భూస్వాముల ఆక్రమణ నుంచి కాపాడతామని జేసీ బాలాజీ హామీ ఇచ్చారు. దళితుల భూములు దళితులకు అప్పగించకపోతే పెద్దఎత్తున పోరాటం చేయాల్సి వస్తుందని, బుచ్చినాయుడు కండ్రిడ తహశీల్దార్ పేదలకు అండగా నిలవాలని వి.నాగరాజు కోరారు.

రేళ్ల రెడ్డెప్పకు డాక్టరేట్ ప్రదానం

క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయం భౌతిక శాస్త్ర పరిశోధక విద్యార్థి రేళ్ళ రెడ్డప్పకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కంట్రోలర్ అఫ్ ఎగ్జామినేషన్స్ ఎం.దామ్లా నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. భౌతికశాస్త్ర విశ్రాంత ఆచార్యులు సికె.జయశంకర్ పర్యవేక్షణలో "ఫోటోల్యుమిని సెన్స్ ప్రాపోర్టీస్ ఆఫ్ టిబి3ం, ఈఆర్3ం, సిఈ3ం- వైబి3ం అండ్ ఎల్ ఎన్ 3ం డోప్డ్ సిఎ2 ఎస్ఐఒ4 పాస్ ఫార్స్ సిన్తసైజ్డ్ ఫ్రమ్ అగ్రో - ఫుడ్ వేస్ట్ మేటీరియల్స్ ఫర్ అప్ - డౌన్ కన్వర్శన్ అండ్ సాలిడ్ స్టేట్ లైటనింగ్ అప్లికేషన్స్" అనే అంశం పై పరిశోధన సిద్ధాంత గ్రంథాన్ని వర్సిటీకి సమర్పించినట్లు వివరించారు. ఈయన ప్రస్తుతం కలికిరి ప్రభుత్వ పాలిటెక్నిక్, కళాశాలలో భౌతికశాస్త్ర అధ్యాపకునిగా పని చేస్తున్నారు.

బోటనీలో కోయ శివప్రసాద్‌కు డాక్టరేట్

క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం జీవశాస్త్ర విభాగపు పరిశోధక విద్యార్థి కోయ శివప్రసాద్ కు డాక్టరేట్ ప్రదానం చేసినట్టు పరీక్షల నియంత్రణాధికారి దామ్లు నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆచార్య ఎన్. సావిత్రమ్మ పర్యవేక్షణలో " స్టడీస్ ఆన్ ఫైటోమీడియేటెడ్ సింథసిస్ ఆఫ్ సిల్వర్ నానోప్రాక్టికల్స్ ఫ్రం నింఫయా స్పైసెస్ క్యారక్టరైజేషన్ అండ్ వాలిడేషన్ " అంశంపై సిద్ధాంత గ్రంథాన్ని వర్సిటీకి సమర్పించినట్లు వివరించారు.

తెలుగులో సురేఖకు డాక్టరేట్ ప్రదానం

ప్రజాశక్తి - క్యాంపస్

శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం తెలుగు విభాగపు పరిశోధక విద్యార్థి సురేఖ దుగులూరుకు డాక్టరేట్ ప్రదానం చేసినట్టు పరీక్షల నియంత్రణాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఆచార్య వై. సుభాషిణి పర్యవేక్షణలో " ఆచార్య కొలకలూరి ఇనాక్ నవలసాహిత్యం మానవతా దకృథం" అంశంపై సిద్ధాంత గ్రంథాన్ని వర్సిటీకి సమర్పించినట్లు వివరించారు.

పాస్టర్స్ అసోసియేషన్ కార్యవర్గం ఏర్పాటు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడు పాస్టర్ సుందర్ రాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ పాస్టర్ జీవమని ఆధ్వర్యంలో నూతన కమిటీ నియామకం జరిగింది. అధ్యక్షుడిగా అంబ్రోస్, ప్రధాన కార్యదర్శిగా రవి ద్యాని, కోశాధికారిగా రఫాయెల్, ఉపాధ్యక్షులుగా మణి బాబు, ఆశీర్వాదం, జాయింట్ సెక్రెటరీలుగా ఎలీషా జోసెఫ్, ట్రెజరర్ గా నహుమ్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఫాస్టర్ల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నూతన కమిటీ కషి చేస్తుందన్నారు.

'పారాచూట్' అడ్వాన్స్‌డ్ బేబీ శ్రేణి ఆవిష్కరణ

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

పారాచూట్ అడ్వాన్స్‌డ్, తరతరాలుగా చక్కని సంరక్షణ, పోషణకు మారుపేరుగా కొనసాగుతూ, ఇప్పుడు పారాచూట్ అడ్వాన్స్‌డ్ బేబీ శ్రేణిని సగర్వంగా ఆవిష్కరించింది. ఎన్నో యేళ్ళ తరబడి మహిళలకు నమ్మకమైన, పారాచూట్ అడ్వాన్స్‌డ్ ఇప్పుడు కుటుంబంలోని శిశువులకు సంరక్షణను అందిస్తుందని మారికో లిమిటెడ్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ సోమశ్రీ బోస్ అవస్తి తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మసాజ్ ఆయిల్, పోషణతో కూడిన సబ్బు, షాంపూ, లోషన్, క్రీమ్, రిఫ్రెషింగ్ పౌడర్లు ఉన్నాయి, ప్రతి ఒక్కటి శిశువు సున్నితమైన చర్మానికి సరైన సంరక్షణను అందించడానికి రూపొందించబడింది. శ్రేణిలోని అన్ని ఉత్పత్తులు 100శాతం వర్జిన్ కోకోనట్ ఆయిల్ గుణాలతో సమద్ధిగా ఉంటాయి అని తెలిపారు.

కైలాసగిరులు సర్వే చేయాలి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

ప్రముఖ శైవాలయమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధమైన కైలాసగిరి పర్వతాలను సమగ్ర సర్వే చేయించాలని శ్రీకాళహస్తి పట్టణ టీడీపీ నాయకులు మంగళవారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్వాతంత్ర్యానికి పూర్వం ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం తయారు చేయించి అప్పగించిన ప్లాన్ ప్రకారం కైలాసగిరి పర్వతాలు శ్రీకాళహస్తీశ్వరాలయానికి విలువైన ఆస్తులన్నారు. అయితే నేడు అధికార పార్టీ ఆధ్వర్యంలో కైలాసగిరుల్లోని విలువైన భూములన్నీ లూటీ అవుతున్నాయని వాపోయారు. పట్టణానికి అతిసమీపంలో ఏర్పాటు చేసిన రాజీవ్ నగర్ టౌన్‌షిప్ లో సుమారు ఐదు వేల పట్టాలు అక్రమార్కుల చేతుల్లో ఉన్నట్లు వస్తున్న ఆరోపణలపై ప్రభుత్వం విచారణ చేపట్టకపోవడంలో అధికార వైసిపి నాయకుల హస్తం ఉందని ఆరోపించారు. అధికార పార్టీ అక్రమాలపై హైకోర్టును ఆశ్రయిస్తున్నట్లు స్పష్టం చేశారు. మిన్నల్ రవి, ప్రకాష్ నాయుడు, షేక్ జిలానీ, డా.యం.ఉమేష్ రావు, డి.వి.నారాయణ తదితరులు పాల్గొన్నారు.

జెడ్ఆర్ యుసిసి సభ్యులుగా పిసి రాయులు

తిరుపతి టౌన్ : పిసిఆర్ వేర్ హౌసింగ్ లిమిటెడ్ చైర్మన్ డాక్టర్ పి సి రాయులు సౌత్ సెంట్రల్ రైల్వే జోనల్ రైల్వే యూజర్స్ కన్సల్ టేటివ్ కమిటీ మెంబర్ గా కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ నియమిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. సుప్రసిద్ధ కస్తూబా గాంధీ ట్రస్ట్, ఎఫ్ సి ఐ, గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ గ్రామీణ అభివద్ధి, పంచాయతీరాజ్ వంటి కేంద్ర మంత్రిత్వ శాఖల ఒక కమిటీ సభ్యుడైన డాక్టర్ పి సి రాయల్ చేసిన సేవలను గుర్తించి కేంద్రమంత్రి రెండు సంవత్సరాల పాటు ఈ పదవిలో. కొనసాగే విధంగా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా పిసి రాయలు మాట్లాడుతూ తాను చేస్తున్న ప్రజాసేవ గుర్తించి ఈ పదవి ఇవ్వడం పట్ల కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవకు కతజ్ఞతలు తెలుపుతున్నట్టు చెప్పారు. పేదల కోసం మరింత విస్తతంగా సేవా కార్యక్రమాలు చేస్తామని చెప్పారు. ఈ పదవి రావడం పట్ల కస్తూబా గాంధీ కేంద్ర ట్రస్ట్ కార్యదర్శి రుద్రరాజు శ్రీదేవి అభినందనలు తెలియజేశారు.

శ్రీవారికి ద్విచక్ర వాహనం విరాళం

తిరుమల : శ్రీవారికి మంగళవారం క్వాంటమ్ ఎనర్జీ లిమిటెడ్ సంస్థ ఎండీ సి.చక్రవర్తి విద్యుత్ ద్విచక్ర వాహనాన్ని విరాళంగా అందించారు. ఈ వాహనం ధర రూ.1,18,276 అని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ముందుగా ఆలయం వద్ద ఈ వాహనానికి పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వాహనం తాళాలను తిరుమల డీఐ జానకిరామ్ రెడ్డికి అందజేశారు.

24, 25వ తేదీల్లో వెంగమాంబ వర్ధంతి ఉత్సవాలు

తిరుపతి సిటీ : శ్రీ వేంకటేశ్వరస్వామికి అపర భక్తురాలైన భక్త కవయిత్రి మాతశ్రీ తరిగొండ వెంగమాంబ 206వ వర్ధంతి ఉత్సవాలు ఆగస్టు 24, 25వ తేదీల్లో తిరుపతి, తరిగొండలో ఘనంగా జరుగనున్నాయి. మాతశ్రీ వెంగమాంబ జన్మస్థలమైన తరిగొండలో కొలువైన శ్రీ లక్ష్మీనసింహస్వామివారి ఆలయంలో ఆగస్టు 24వ తేదీ సాయంత్రం 5.30 గంటల నుండి ఆధ్యాత్మిక, భక్తి సంగీత కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆగస్టు 25వ తేదీ సాయంత్రం 6 గంటలకు శ్రీలక్ష్మీనసింహస్వామివారికి కల్యాణోత్సవం, అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులతో భక్తి సంగీత కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

ముక్కంటి ఆలయంలో మరో పారిశుధ్య కార్మికురాలు మృతి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి శ్రీకాళహస్తీశ్వరాలయంలో పొరుగు సేవల కింద పని చేసే కె.రవణమ్మ (65) అనే మరో పారిశుధ్య కార్మికురాలు మంగళవారం అనారోగ్యంతో మృతి చెందింది. ఈమె కుటుంబం శ్రీకాళహస్తి పట్టణం తెలుగుగంగ కాలనీలో నివాసం ఉంటోంది. రవణమ్మ మతితో తొమ్మిది రోజుల వ్యవధిలో మతి చెందిన ముక్కంటి ఆలయ ఉద్యోగుల సంఖ్య నాలుగుకు చేరింది. వరుస మరణాల నేపథ్యంలో ముక్కంటి ఆలయ ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు.

సమాజహితం.. ప్రజాశక్తి దినపత్రిక

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): నిరంతరం సమాజహితం కోసం అహర్నిశలు పనిచేసేది ప్రజాశక్తి దినపత్రిక అని తిరుచానూరు పంచాయతీ సర్పంచి కీరకట్టు రామచంద్రారెడ్డి కొనియాడారు. ప్రజాశక్తి 43వ వార్సికోత్సవ ప్రత్యేక సంచికను మంగళవారం ముళ్ళపూడి సర్పంచ్ సురేష్ రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రజాశక్తి తిరుపతి ఎడిషన్ మేనేజర్ సిఎస్.ప్రసాద్, సిటీ ఇన్‌ఛార్జి పాకాల నాగరాజ, ఏడీవీటీలు శ్రీనివాసుల రెడ్డి, మునిమోహన్ తదితరులు పాల్గొన్నారు.



పకడ్బందీగా రీసర్వే చేపట్టాలి

ప్రజాశక్తి-బాలాయపల్లి: రీ సర్వే సక్రమంగా ఉండాలని తహ శీల్దారు శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం తహశీల్దారు కార్యాలయంలో రీ సర్వే పై మండల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గ్రామీణ ప్రాంతాల్లో పేదల భూములకు ఎటువంటి అవాంతరాలు జరగకుండా చర్యలు చేపట్టాల్సిన బాధ్యత సర్వేయర్లపై ఆధారపడి ఉంటుందని హెచ్చరించారు. భూములు మార్పులు, చేర్పులు ఉంటే తమ దష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్, మస్తాన్, ఆర్ఐ పూర్ణ, సర్వేయరు శరత్ రాజు, వీఆర్వోలు, సచివాలయం సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

జనసేన పార్టీని గెలిపించండి

ప్రజాశక్తి-గూడూరు రూరల్: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీని గెలిపించి పవన్ కళ్యాణ్‌ను ముఖ్యమంత్రి చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రజలను కోరుతున్నామని జనసేన పార్టీ అభిమాని మధు తెలిపారు. హైదరాబాద్ ప్రాంతానికి చెందిన మధు అనే యువకుడు పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటూ హైదరాబాదు నుండి సైకిల్‌పై ఈనెల 13 న తిరుమలకు ప్రారంభించిన యాత్ర మంగళవారం గూడూరు పట్టణానికి చేరుకుంది. దీంతో ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్, జనసేన పార్టీ నాయకులు మధును కార్యాలయానికి తీసుకువెళ్లి శాలువా కప్పి అభినందించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు ఇంద్రవర్ధన్, వంశీ, శ్రీనాథ్, సనత్, శివ, శ్రీనాథ్, ధనుంజయ, శంకర్ పాల్గొన్నారు.

విద్యుత్తు స్తంభాల ఏర్పాటు

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: స్థానిక పురపాలక సంఘం 14వ వార్డులోని ఎన్జీవో కాలనీ గుట్టపైన మున్సిపల్ వైస్ ఛైర్మన్ డి జయ ప్రకాష్ ఆధ్వ ర్యంలో మంగళవారం నూతనంగా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడం తోపాటు దీపాలు వేయించారు. స్థానికులు మంత్రి రోజాతోపాటు కౌన్సిలర్ జయప్రకాష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

శ్మశాన స్థలంలో ఉపాధి పనులు

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: వేపగుంట పంచాయతీలో ఎంపీపీ మునివేలమ్మ కోరిక మేరకు మంత్రి ఆర్‌కే రోజా సహకారంతో అధికారులు స్పందించి వెంటనే శ్మశాన స్థలాన్ని కేటాయించారు. ఈ స్థలంలో అవసరమైన మౌలిక వసతులు సమకూర్చేందుకు మంగళవారం ఉపాధి పనులు చేపట్టారు.

విద్యా సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ: చల్లమాంబాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో 35 మంది విద్యార్థులకు స్కూల్ మేళా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం నోటు పుస్త కాలు, విద్యాసామగ్రి అందించారు. ఎంఈవో ముని సుబ్ర హ్మణ్యం చేతుల మీదుగా పిల్లలకు పంపిణీ చేశారు. కార్య క్రమంలో ప్రధానోపాధ్యాయులు చిట్టిబాబు, సంస్థ కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు విజయ్, లక్ష్మి, కష్ణ కుమార్, ఐఐటి తిరుపతి నితీష్ ప్రణవ్ సుతార్ తదితరులు పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికల్లో టీడీపీదే విజయం

ప్రజాశక్తి-వెంకటగిరి: రానున్న ఎన్నికల్లో టీడీపీదే గెలుపు అని...ఆ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు చంద్రమోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ శాసనసభ్యులు కురుగొండ్ల రామకష్ణ, 18 మంది పార్టీ నాయకులపై పెట్టిన అక్రమ కేసులకు నిరసనగా సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహయాదవ్, ప్రముఖ పారిశ్రామికవేత్త కొండేపాటి గంగాప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పరసా వెంకటరత్నం, మాజీ శాసనసభ్యులు సునీల్ కుమార్, సుగుణమ్మ, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జీలు సుధీర్ రెడ్డి, నెలవల సుబ్రమణ్యం, రాష్ట్ర కార్యదర్శి గంగోడు నాగేశ్వరావు ఆధ్వర్యంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. సమా వేశంలో మాట్లాడుతూ తన రాజకీయ జీవిత చరిత్రలో ఇలాంటి ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదని.. ప్రతి మనిషికి నిరసన హక్కు ఉంటుందని ఆ హక్కు అని.. రాష్ట్ర ప్రభుత్వం హరించడం సరికాదన్నారు. చంద్రబాబు నాయుడుపై వైసిపి మూకలు జరిపిన దాడికి నిరసనలు, దిష్టిబొమ్మల ద హనం చేస్తే వైసీపీ కార్యకర్తలపై హత్యా ప్రయత్నం చేసినట్లు.. కత్తితో గొంతులో పొడవడానికి ప్రయత్నించినట్లు ఓ వికలాంగుడిపై కేసు పెట్టడం ఈ ప్రభుత్వం సమాజానికి ఏమి నేర్పుతుందని... అతనిపైనే కాకుండా ఆ ప్రాంతంలో లేని 18 మందిపై కేసులు పెట్టడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. టిడిపి నాయకులపై తప్పుడు కేసులు పెట్టిన వారికి విమానం టిక్కెట్లు బుక్ చేసి బ్యాంకాక్ పంపడం ఎంత దారుణమో అర్థమవుతుందని సోమిరెడ్డి అన్నారు. ప్రతిపక్షంపై తప్పుడు కేసులు బనాయించి కొత్త

విధానాలను ప్రేరేపిం చడం తగదన్నారు. ప్రభుత్వం చేస్తున్న చట్ట వ్యతిరేక చర్యలకు బాధ్యత వహిస్తూ జిల్లా పోలీస్ యంత్రాంగం పెట్టిన కేసులను పరిశీలించి దిష్టిబొమ్మను దహనం చేసిన క్రాస్ రోడ్డులోని సీసీ పుటేజీ పరిశీలించి కేసు తొలగిం చాలని తెదేపా నాయకులు ముక్తకంఠంగా తెలిపారు. సమావేశంలో నియోజకవర్గ పరిశీలకులు జన్ని రమణ య్య, శ్రీపతి బాబు, రుద్రకోటి సదాశివం, రాష్ట్ర యువత ఉపాధ్యక్షులు మాధవ, నియోజకవర్గ నాయకులు మస్తాన్ యాదవ్, నాయుడుపేట శిరసనంబేటి విజయభాస్కర్ రెడ్డి, డక్కిలి మాజీ ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యులు పోలంరెడ్డి వెంకటరెడ్డి, ఏలేశ్వరం రామచంద్రయ్య, వెంకటగిరి రూరల్, డక్కిలి, రాపూరు, కలువాయి మండల అధ్యక్షులు పప్పు చంద్రమౌళి రెడ్డి, పోలంరెడ్డి కోటేశ్వర రెడ్డి, దందోలు వెంకటేశ్వర్లు రెడ్డి, గోనుగుంట వెంకటేశ్వర్లు నాయుడు, తిరుపతి పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి అవ్వారు సత్యనారాయణ, కార్యదర్శి మగ్గం వెంకటాచలం, తిరుపతి పార్లమెంట్ రైతు విభాగ అధికార ప్రతినిధి దాసరి ప్రభాకర్ నాయుడు, సీనియర్ నాయకులు వల్లభనేని మధు నాయుడు, దాసరి రాజగోపాల్ నాయుడు కొర్రపాటి రామచంద్రయ్య, వెంకటగిరి పట్టణ, రూరల్, బాలా యపల్లి, డక్కిలి, కలువాయి మండలాల ప్రధాన కార్యద ర్శులు గల్లా శ్రీనివాసులు, కూను సూరి, కూను శ్రీహరి, బల్లమ్ కుమార్, పీర్ల సోమయ్య, నియోజకవర్గ మైనార్టీ, రైతు విభాగ అధ్యక్షులు రఫీ, జగదల్ నాయుడు, యూనిట్ ఇంచార్జీలు గుత్తికొండ బాబు, చాటా రాజా, ఉపాధ్యక్షులు చెంగరావు, నిడిగింటి రవిచంద్ర, తిరుపతి పార్లమెంట్ యువత అధికార ప్రతినిధి కలపాటి హరిప్రసాద్, కార్యదర్శి ఆవుల మురళి, నిర్వాహక కార్యదర్శి పులుకొల్లు శివకుమార్, టౌన్ మైనార్టీ అధ్యక్షులు ఇర్షాద్, వార్డుల ఇంఛార్జీలు యాళ్ల సంజీవయ్య, మందా వెంకటరమణ, దొడ్డి భాస్కర్ రెడ్డి, మెట్టు బాషా, యువత నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్ : గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చూడాలని.. సమస్యలకు ఎప్పటికప్పుడు పరిష్కారం చూపాలని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్.కె.రోజా అన్నారు. వడమాలపేట మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ విజయలక్ష్మి అధ్యక్షతన మంగళవారం జనరల్ బాడీ సమావేశంలో నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా మంత్రి పాల్గొని మాట్లాడారు. వడమాలపేట మండలంలోని గడపగడపకు మన ప్రభుత్వంలో మంజూరైన అభివద్ధి పనులు, నాడు-నేడు పనులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. అన్ని ప్రభుత్వ హాస్పిటల్లో పరికరాలు, మెడిసిన్స్ అందుబాటులో ఉండాలని..అవసరమైతే రోజా చారిటబుల్ ట్రస్టు నుంచి తెప్పిస్తామని చెప్పారు. ఈనెల 28వ తేదీన జగనన్న విద్యా జీవన పథకాన్ని లాంఛనంగా ప్రారంభించడానికి ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి నగరి పట్టణానికి వస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో

ఎంపీడీవో భానుమూర్తి, తహశీల్దారు సుబ్రహ్మణ్యం, జడ్పీటీసీ మురళీధర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ లోకేష్ రెడ్డి, కాయం సింగిల్ విండో అధ్యక్షులు సుధీర్‌రెడ్డి, ఎంపీటీసీలు, బాబుసాహెబ్, కోఆప్షన్ సభ్యులు, సర్పంచులు, మణి రాజు, ఏఈలు, పంచాయతీ కార్యదర్శులు, మండల అధికారులు పాల్గొన్నారు.

సమస్యలపై గూడూరు ఎమ్మెల్యేకు వినతి

ప్రజాశక్తి-గూడూరు టౌన్ : తిరుపతి జిల్లా బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సి.ఐ.టి.యు (అనుబంధం) ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గూడూరు శాసనసభ్యులు వెలగపల్లి వరప్రసాద్‌ను కలిసి గూడూరు భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు పలు సమస్యలతో కూడిన వినతి పత్రం అందించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాలుగు సంవత్సరాల కాలంలో భవన నిర్మాణ కార్మికులకు ఏ ఒక్క సంక్షేమ పథకాలు అమలు జరగడంలేదని, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇసుక అడ్డుకున్నారని.. కరోనా లాక్ డౌన్ కాలంలో కార్మికులు ఉపాధి కోల్పోయి లక్షలాది మంది కార్మికుల కుటుంబాలు రోడ్డున పడి తీవ్రంగా నష్టపోవడం జరిగిందని వాపోయారు. ఇతర రాష్ట్రాల్లో అమలు చేస్తున్నట్లుగానే పెన్షన్, స్కాలర్‌షిప్‌లు, ప్రమాద బీమా, సహజ మరణాలు, వితంతు పెన్షన్, వివాహ కానుక, నిర్మాణ కార్మికుల పిల్లలకు సైకిళ్లు, గహ నిర్మాణాలకు లోన్లు తదితర పథకాలు అమలు చేయాలని, నిర్మాణ కార్మికుల కుటుంబాల కోసం ఏర్పాటు చేసిన సంక్షేమ బోర్డును పునరుద్ధరణ చేసి సంక్షేమ పథకాలు యథావిధిగా అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో

గూడూరు డివిజన్ అధ్యక్షులు సయ్యద్ రఫీ, డివిజన్ కార్యదర్శి సేలం శేఖరాచారి, భవన నిర్మాణ కార్మిక సంఘం వ్యవస్థాపకులు పుట్టా శంకరయ్య, ఉపాధ్యక్షులు గండికోట మధు, సహాయ కార్యదర్శి శ్రీనివాసులు రాజు, పట్టణ సి.ఐ.టి.యు అధ్యక్షులు బి.వి.రమణయ్య, ప్రధాన కార్యదర్శి ఎస్. సురేష్, చెన్నూరు కమిటీ సభ్యులు గుర్రం రమణయ్య, బండి.కిష్టయ్య, పర్వతాల శీనయ్య, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ అధికారంతోనే పరిశ్రమలు

ప్రజాశక్తి-రేణిగుంట: 'మీ ఆశీర్వాదం కోసం.. ఇంటింటికీ మీ బొజ్జల' కార్యక్రమంలో భాగంగా రేణిగుంట మండలం గుత్తివారిపల్లి పంచాయతీలో మంగళవారం శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డి సతీమణి బొజ్జల రిషితరెడ్డి ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు ముని చంద్రారెడ్డి, మునస్వామినాయుడు, పుష్పనాథం, మహబూబ్‌బాషా, కన్నన్‌రెడ్డి, రవి, చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి రూరల్: శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు రాచగున్నేరి పంచాయతీలో మహాశక్తి కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. అలాగే సుబ్బానాయుడుకండ్రిగ పంచాయతీలో మహాశక్తి కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బొల్లినేని జగన్నాథంనాయుడు, టీడీపీ మండలాధ్యక్షుడు కామేష్ యాదవ్, మండల మహిళా అధ్యక్షులు రత్నకరం సుభాషిని, మాజీ వైస్ ఎం.పీ.పీ దొరైరాజ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ అసమర్ధ పాలనతోగ్రామాలు అంధకారం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: నాడు చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రిగా లోటు విద్యుత్ రాష్ట్రాన్ని మిగులు విద్యుత్ రాష్ట్రంగా మార్చారని..ఒక్క ఛాన్స్‌తో అధికారంలోకి వచ్చిన వైసీపీ రాష్ట్ర ప్రజలను అంధకారంలో ముంచేసిందని.. నేడు విపరీతమైన, అప్రకటిత విద్యుత్ కోతలు పెట్టడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి గాలి భాను ప్రకాష్ పేర్కొన్నారు. రాత్రి వేళల్లో కరెంట్ లేక పిల్లలు, వద్ధులు, రోగులు తీవ్ర కష్టాలు పడుతున్నారని వాపోయారు. గంటల తరపడి కరెంట్ సరఫరా లేకపోవడంతో ఎక్కడికక్కడ ప్రజలు రోడ్ల పైకి వస్తున్నారు. నగరి నియోజకవర్గంలో సుమా రు ఏడు, ఎనిమిది గంటలపాటు కరెంటు సరఫరా నిలిపి వేస్తుండడంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వ్యవ సాయంకు ఇచ్చే కరెంటు కనీసం 5 గంటలు కూడా ఇవ్వక పోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు.

సాహితీ సదస్సు నిర్వహించడం అభినందనీయం

- టిటిడి అన్నమాచార్య ప్రాజెక్ట్ సంచాలకులు ఆకెళ్ల విభీషణ శర్మ

ప్రజాశక్తి - గూడూరుటౌన్ : గూడూరు పట్టణంలోని డిఆర్‌డబ్ల్యు మహిళా కళాశాలలో టిటిడి, డి.ఆర్.డబ్ల్యు కళాశాల ఆధ్వర్యంలో తాళ్లపాక అన్నమాచార్య జాతీయ సాహితీ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టిటిడి అన్నమాచార్య ప్రాజెక్ట్ సంచాలకులు ఆకెళ్ల విభీషణ శర్మజ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువతను చైతన్య పరుస్తూ అన్నమాచార్య అనేక సాహిత్యాలు , పద్యాలు రచించారని తెలిపారు. రామాయణంలో రాముడి గొప్పతనాన్ని వాల్మికి తెలియజేశారని ,కష్ణ తత్వాన్ని వ్యాస మహర్షి చెప్పారని కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి ఆధ్యాత్మిక యోగ తత్వాన్ని అన్నమాచార్య సాహిత్యం పాటల ద్వారా తెలియజేశారని అన్నారు. తొలి వాగ్గేయ కారుడు అన్నమాచార్య గురించి జాతీయ సాహితీ సదస్సు ఈ కళాశాలలో నిర్వహించడం ఎంతో అభినందనీయమని వెల్లడించారు. కార్యక్రమంలో ఆచార్య బూదాటి వెంకటేశ్వర్లు, డాక్టర్ జనార్ధన్ రెడ్డి, మెహర్ మణి, విద్యాసాగర్, హనుమంతరావు, రామ్మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

ఆరోతరగతిలో విద్యార్థి చేరిక

ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ: కాంపౌండ్ గిరిజన కాలనీకి చెందిన లీలయ్య అనే బాలుడిని గుర్తించి ఎంఈవో రవీంద్రనాథ్ మంగళవారం బుచ్చినాయుడుకండ్రిగ జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో చేర్పించారు. పిల్లలు బడిలోనే ఉండాలని.. మంచి ఉన్నత విద్యను అందుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు, శ్రీనివాసులు, శిరోమణి, ప్రసూన తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ నమోదు కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి -సత్యవేడు: మండలంలో ఆధార్ నమోదు ప్రత్యేక క్యాంపులు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఆం బాకం సచి వాలయ ప్రాంగణంలో ఆధార్ నమోదు ప్రక్రియను ఎంపీ డీవో చంద్రశేఖర్ సందర్శించి పరిశీలించారు. ప్రతి ఒక్కరూ ఆధార్ నమోదు ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

పశువులకు వైద్యసేవలు

ప్రజాశక్తి-యర్రావారిపాలెం: కోటకాడపల్లి పంచాయతీ తలుపుల బీఎంసీయూ పరిధిలోని తడికల చేనుపల్లిలో శ్రీజ పాల డెయిరీ ఆధ్వర్యంలో మంగళవారం పశువైద్య శిబిరం నిర్వ హించినట్లు డాక్టర్ జగన్మోహన్ రెడ్డి తెలిపారు. పశువులకు వచ్చే వ్యాధులు.. తీసుకోవాల్సిన జాగ్రత్తలు.. ఎలాంటి మందులు వాడాలి అనే విషయాలను తెలియజేశారు. పశువులకు కాల్షి యం, మినరల్ మిక్చర్, ఇతర మందులను సగం ధరలకే అందిస్తున్నామని.. పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏరియా మేనేజర్ భాస్కర్‌రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో పాలమిత్ర చిన్నపరెడ్డి, డెయిరీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

బాధితులకు వైఎస్ఆర్ బీమా అందజేత

ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ: బుచ్చినాయుడు కండ్రిగ పంచాయతీకి చెందిన లక్ష్మీపురం గిరిజన కాలనీలో వెంకటేష్ అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఎంపీపీ సుబ్బలక్ష్మి, సర్పంచి వెంకటమ్మ, వైస్ సర్పంచి మునిరాజా చేరుకుని వైఎస్ఆర్ బీమా సొమ్ము రూ.10 వేలు ఆ కుటుంబానికి తక్షణ సాయంగా అందించారు.

గంగమ్మకు ఎమ్మెల్యే బియ్యపు సారె..!

ప్రజాశక్తి-రేణిగుంట: రేణిగుంట పట్టణంలోని గంగమ్మ జాతర సందర్భంగా మంగళవారం శ్రీకాళహస్తి నియో జకవర్గ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అమ్మవారికి సారె సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త సోలా మల్లికార్జునరెడ్డి, మాజీ సర్పంచ్ జ్యోతినారాయణ,. రేణిగుంట వైసీపీ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, సర్పంచ్ నగేష్, పట్టణ యువత అధ్యక్షుడు ఎంజీ రాజేష్, తారకరామానగర్ ఇన్చార్జ్ ఎమ్మెస్సార్, వార్డు మెంబర్లు కార్యకర్తలు. పాల్గొన్నారు.

మద్యం మత్తులో కిందపడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి -తిరుపతి సిటీ : మద్యం మత్తులో ఓ వ్యక్తి నాలుగవ అంతస్తుపై నుండి పడి మతి చెందిన సంఘటన మంగళ ారం తిరుపతిలో చోటు చేసు కుంది. పోలీసుల కథనం మేరకు ఒరిస్సా రాష్ట్రానికి చెందిన వలస కూలి గంగా కబాసి (32) తిరుపతి రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదురుగా నిర్మిస్తున్న భవనం వద్ద వలస కూలీగా పని చేస్తున్నాడు. సోమవారం అర్ధరాత్రి మద్యం మత్తులో 4 వ అంతస్తు నుండి కింద పడటంతో తీవ్రంగా గాయపడ్డాడు. తోటి స్నేహితులు గుర్తించి తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు పరీక్షించిన వైద్యులు అప్పటికే అతడు మతి చెందినట్లు వెల్లడించారు. పోస్టుమార్టం నిమిత్తం మతదేహాన్ని ఎస్వీ మెడికల్ కాలేజీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: మెగాస్టార్ చిరంజీవి 68వ జన్మదిన వేడుకలను జనసేన పార్టీ నాయకులు పి.గోపి రాయల్, రమేష్‌బాబు ఆధ్వర్యంలో పుత్తూరులో ఘనంగా నిర్వహించారు. స్వీట్లు పంపిణీ చేశారు. ఆలయాల్లో మెగాస్టార్ చిరంజీవి కోసం అర్చనలు, పూజలు చేపట్టారు. తిరుపతి జిల్లా కాపు సంక్షేమ యువసేన అధ్యక్షుడు, జనసేన పార్టీ నాయకుడు శ్రీరామ్ గోపి రాయల్, ఏపీ రాష్ట్ర కాపు సంక్షేమ రైతు విభాగం ఉపాధ్యక్షుడు జి కష్ణయ్య, మెగాస్టార్ అభిమానులు, జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రికార్డుల పరిశీలన

ప్రజాశక్తి-కోట: నెల్లూరుపల్లి కొత్తపాలెం ప్రాథమిక పాఠశాలను ఎంఈవో మస్తానయ్య మంగళవారం తనిఖీ చేశారు. పలు రికార్డులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మావతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.